వేతన ఉపాధి కల్పించడమే లక్ష్యం : ఎంపీడీవో

నవతెలంగాణ-గీసుగొండ



గ్రామీణప్రాంతాల్లోని మౌలికసదుపా యాలను అభివృద్ధి చేసే పనుల ద్వారా వేతన ఉపాధిని కల్పించడం ద్వారా ప్రజల జీవన భద్రత పెంపొందించడమే ఉపాధి హామీ ఉద్దేశం అని ఎంపీడీవో వీరేశం అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం మొదలై 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలోని బొడ్డుచింతలపల్లి గ్రామంలో ఎంపీడీవో వీరేశం ఆధ్వర్యంలో ఉపాధి హామీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లను శాలువాతో సన్మానించి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అనేది నిరుపేదల కోసం ఏర్పాటు చేసిందని పేద ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల కోసం కలిసి పోరాడుదాం

నవతెలంగాణ-వరంగల్



కార్మికుల హక్కుల కోసం కలిసి పోరాడుదామని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు నమిండ్ల చిన్న స్వామి అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణం లో నమిండ్ల చిన్న స్వామి 56 వ జన్మదినం ను పురస్కరించుకుని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమల వేసిన అనంతరం నిరుపేదలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన ధ్యేయంగా బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాజరపు భాస్కర్, వేల్పుల దయాకర్, కాడారి అనిల్ కుమార్, మేకల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రైల్వేకు రూ.5,071 కోట్లు



- కాజీపేట వ్యాగన్ పరిశ్రమకు రూ.150 కోట్లు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

దక్షిణ మధ్య రైల్వేలో కాజీపేట సబ్‌డివిజన్‌లోని పలు పనులకు కేంద్ర బడ్జెట్‌లో రూ.1.089.89 కోట్లు కేటాయించారు. ఇందులో ప్రధానంగా కాజీపేట వ్యాగన్ పరిశ్రమకు రూ.150 కోట్లు కేటాయించారు. ఈ పరిశ్రమ నిర్మాణ పనులను 2025 ఫిబ్రవరిలోపు పూర్తి చేయాల్సి వుంది. తెలంగాణ రాష్ట్రానికి గతఏడాది రైల్వేలకు రూ.4,418 కోట్లు కేటాయించగా ఈ బడ్జెట్‌లో రూ.5,071 కోట్లను కేటాయించారు. కాజీపేట-బల్లార్షాకాజీపేట-విజయవాడల మధ్య మూడో రైల్వేలైన్ నిర్మాణానికిసైతం నిధులు కేటాయించారు. కాజీపేటలో రైల్వే కోచ్‌ఫ్యాక్టరీ, రైల్వేడివిజన్‌ల ఊసే లేకుండా పోయింది. ఈ బడ్జెట్‌లో కొత్త రైళ్ళ ప్రతిపాదనలు ఏమి లేవు. కాజీపేట రైల్వే అభివృద్ధిపై ఇప్పుడిప్పుడే ఆశలు చిగురిస్తున్నాయి. ఎన్నో దశాబ్దాల అనంతరం గత ఏడాది కాజీపేటలో వ్యాగన్ తయారీ పరిశ్రమ నిర్మాణ పనులు ప్రారంభించగా, ఈ తాజా బడ్జెట్‌లో వ్యాగన్ తయారీ పరిశ్రమ నిర్మాణానికి రూ.150 కోట్ల కేటాయించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలోపు ఈ పరిశ్రమను పూర్తి చేయాల్సి వుంది. గత బడ్జెట్‌తో పోల్చితే ఈసారి బడ్జెట్‌లో దక్షిణమధ్య రైల్వేకు సంబంధించి తెలంగాణ రాష్ట్రానికి కేటాయింపులు పెరిగినట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతియేటా 142 కిలోమీటర్ల మేరకు రైల్వే లైన్ నిర్మాణం జరుగుతుంది. గత పదేళ్లలో 414 ఆర్‌ఓబిలు, ఆర్‌యుబిలను నిర్మించినట్లు రైల్వే శాఖ మంత్రి ప్రకటించడం గమనార్హం. రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్‌లను అమృత్‌భారత్ స్టేషన్‌గా అభివృద్ధి చేశారు.

పిట్‌లైన్ నిర్మాణానికి రూ.7.55 కోట్లు

కాజీపేట జంక్షన్‌లో నిర్మిస్తున్న పిట్‌లైన్ నిర్మాణానికి రూ.7.55కోట్లు కేటాయించారు. ఈ పిట్‌లైన్‌ను (25 కోచ్‌ల పొడవు)తో నిర్మిస్తున్నారు. రైల్వే కోచ్‌ల మెయింటెనెన్స్‌కు ఈ పిట్‌లైన్ వినియోగిస్తారు.

మూడో లైన్ నిర్మాణానికి రూ. 788.36 కోట్లు

కాజీపేట-బల్లార్షా రైల్వేలైన్‌లోమూడో రైల్వేలైన్ నిర్మాణానికి రూ.450.86 కోట్లు కేటాయించారు. రాఘు వాపూర్-మందమర్రిల మధ్య పనులు జరుగుతున్నాయి. 2015-16లో మంజూరైన ఈ పనులు 201 కిలోమీటర్ల మేరకు పూర్తికావాల్సివుంది. కాజీపేట-విజయవాడల మధ్య మూడో రైల్వే నిర్మాణానికిరూ.337.5కోట్లు కేటాయించారు. 2012-13లో ఈమూడో లైన్ నిర్మాణానికి రూ.1,953 కోట్లు మంజూరు చేశారు. 220 కిలోమీటర్ల మేరకు పనులు పూర్తి చేయాల్సి వుంది. ఈ రెండు మూడో రైల్వే లైన్‌ల నిర్మాణానికి మొత్తంగా రూ.788.36 కోట్లు మంజూరు చేశారు. ఈ రెండు పనులు వేగంగా జరుగుతున్నాయి. సికింద్రాబాద్-కాజీపేటల మధ్య లెవల్ క్రాసింగ్ వద్ద ఆర్‌ఓబి నిర్మాణానికి రూ.18.06 కోట్లు మంజూరు చేశారు.

కాజీపేట ఎలక్ట్రిక్ లోకో షెడ్ హోమింగ్ కెపాసిటీ ఆగ్‌మెంటేషన్ కోసం రూ.1.70 కోట్లు కేటాయించారు. కాజీపేట లోకోషెడ్ వించ్‌ప్లస్ షెడ్ సిఎన్‌సి అండర్ ఫ్లోర్‌వీల్ లేథ్ ఏర్పాటుకు రూ.9.16 కోట్లు మంజూరు చేశారు.

కొత్త రైళ్ల ఊసే లేదు

కాజీపేట నుండి నాగ్‌పూర్ ఫాస్ట్ పాసింజర్ రైలును ప్రారంభిస్తే లాభదాయకంగా వుంటుందని, దీంతో రైల్వేకు అధిక లాభాలు వస్తాయని అంచనాలున్నా రైల్వే ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు. ప్రతియేటా బడ్జెట్‌లో కొత్త రైళ్లకు సంబంధించి ప్రధానంగా కాజీపేట-నాగ్‌పూర్ ఫాస్ట్ పాసింజర్ కోసం ఎదురుచూడడం ఆశాభంగం కావడం కాకతాళీయంగామారింది. మెమొ రైళ్లకు స్థానికంగా మంచి డిమాండ్ కూడా వుంది. ఈ రైళ్లను కొంత మేరకు పెంచితే మరింత ఆదాయాన్ని రైల్వే శాఖ గడించే అవకాశముందని రైల్వే కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నా, బడ్జెట్‌లో ఆ ఊసే కరువైంది. ఇక్కడి నుండి షిర్డికి కూడా మంచి డిమాండ్ వుంది.

కాజీపేట కేంద్రంగా పలు రైళ్లను ప్రవేశపె డితే రైల్వే శాఖకు గణనీయమైన ఆదాయం వస్తుందని అంచనాలున్నా, ఆ మేరకు రైల్వే ఉన్నతాధికారులు, కేంద్ర రైల్వేశాఖ పట్టించుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

సీపీని కలిసిన భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్‌కిషోర్ ఝూను భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజు మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందచేశారు. శుక్రవారం పోలీసు కమిషనరేట్ లో ఈ సందర్భంగా ఇద్దరు పలు అంశాలపై ముచ్చటించారు.

సొంత గ్రామానికి సేవ చేయడం ఒక వరం

నవతెలంగాణ-రాయపర్తి



సొంత ఊరు కన్నతల్లి వంటిదని.. సొంత ఊరుకు సేవ చేయడం ఒక వరం అని రాయపర్తి ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి అన్నారు. సర్పంచ్‌లు పదవీకాలం ముగిసిన సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జినుగుఅనిమిరెడ్డి ఆధ్వర్యంలో సర్పంచులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ... మహాత్మాగాంధీ కలలుకన్న గ్రామస్వరాజ్యం ఈ ఐదు సంవత్సరాల్లో నెరవేరిందన్నారు. ఎన్నికలు సర్వ సాధారణం అని అభివద్ధి నిరంతర ప్రక్రియ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలతో గ్రామాలు సస్యశ్యామలంగా రూపాతరం చెందాయి అని తెలిపారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో గ్రామాల్లో చరిత్రలో నిలిచే అభివృద్ధి పనులు జరిగినట్లు వ్యాఖ్యానించారు. ప్రజానేత ఎర్రబెల్లి దయాకర్ రావు నాయకత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. పదవీకాలం ముగించుకుంటున్న సర్పంచ్‌లు రానున్నరోజుల్లో కూడా ప్రజా సేవలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ గుగులోత్ కిషన్‌నాయక్, ఎంపిఓ తుల రాంమ్మోహన్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఐత రాంచందర్, అధికారులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన

నవతెలంగాణ-మట్టెవాడ

ఇసుక ట్రాక్టర్ల డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించలనీ ఇతర వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని వరంగల్ ట్రాఫిక్ సిఐ వెంకన్న డ్రైవర్లకు సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివా రించడంలో భాగంగా సీపీ ఆదేశాల మేరకు శుక్రవారం రోడ్ల పై ఇసుక ట్రాక్టర్లు నడుపుతూ అడ్డాలపై ట్రాక్టర్లు నిలుపుతున్న ట్రాక్టర్ డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలు ప్రమాదల నివారణపై అవగాహన కల్పించారు. సికేఎం కాలేజీ నుండి దేశాయి పేట రోడ్ పైన ఇసుక ట్రాక్టర్ డ్రైవర్లకు తమ వాహనాల వేగాన్ని నియంత్రించుట, రోడ్‌పైన ఇసుక పడకుండా జాగ్రతలు తీసుకోవాలని దాని వలన జరిగే రోడ్ ఆక్సిడెంట్ లకు కారణం కాకూడదని పేర్కొన్నారు. రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ నిలుపకుడదని ట్రాక్టర్లను సీకేఎం కాలెజి దగ్గర మాత్రమే ఉంచాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

మోడల్ స్కూల్లో అడ్మిషన్లు ప్రారంభం

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని అమీనాబాద్ మోడల్ స్కూల్లో అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైందని ప్రిన్సిపాల్ ఎస్పీ ప్రసన్నలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆరవ తరగతిలో 100 సీట్లు, 7, 8, 9 ,10 తరగతి లో మిగిలిన సీట్లలో ఆన్లైన్లోసెంటర్లో, మీసేవ కేంద్రాలలో ఈనెల 22 వరకు మోడల్ స్కూల్ సైట్ లో ఆధార్ కార్డు, పాస్ ఫొటో సైజ్,స్టడీ సర్టిఫికెట్ తో అర్హత గల అభ్యర్థులు అప్లై చేసుకోవాలని దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

గుర్తు తెలియని మహిళా మృతదేహం లభ్యం

నవతెలంగాణ-పర్వతగిరి



మండలం లోని అన్నారం షరీఫ్ దర్గాలో శుక్రవారం ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఇక్కడి దర్గాకు ప్రతి శుక్రవారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. ఈ క్రమంలో చెరువులో ఒక్క ముస్లిం మహిళ మృతదేహం కనిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించగా మృతదేహాన్ని బయటకు తీశారు. చామన ఛాయ, ఎత్తు సుమారు 5.4, వయస్సు సుమారు 20 నుండి 25 ఏళ్ళు, నలుపు రంగు పంజాబీ డ్రెస్ వేసుకుంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహం ఆచూకి తెలిసిన వారు 8712685242, 8712685241, 87126850288లలో సంప్రదించాలన్నారు.

బావిలో పడి రెండేళ్ల బాలుడు మృతి

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ మండల కేంద్రంలోని రామాలయం వీధిలోని నివాసముంటున్న మధ్యప్రదేశ్ కు చెందిన రజనిసోవెల్ బెగల్ దంపతులు పానీపూరి బండి నడుపుకుంటు నెక్కొండలో జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం ఇంటి వద్ద ఆడుకుంటున్న 22 నెలల బాలుడు కార్తీక్ ప్రమాదవశాత్తు బావిలో జారి పడిపోయాడు. తల్లిదండ్రులు అరుపులు కేకలు వెయ్యడంతో చుట్టుప్రక్కల వాళ్లు వచ్చి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై జానీ పాషా బాలుడిని వెలికి తీపించేందుకు యత్నించగా ఫలితం లేకపోవడంతో ఫైర్ సిబ్బంది కి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని బావిలోని నీటిని తోడి బాలుడిని మతదేహాన్ని వెలికి తీశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-గీసుకొండ



మండలంలోని ఎలుకుర్తి హవేలీ గ్రామానికి చెందిన మైదం ప్రేమ నీలఅనే పేద మహిళ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించింది. విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా నాయకులు అల్లం బాల కిషోర్‌రెడ్డి రూ.5వేలు ఆర్థిక సాయం చేసి తన గొప్పతనాన్ని చా టుకున్నారు. ఈ కార్యక్రమంలో అల్లం మర్రెడ్డి మండల పార్టీ అధ్య క్షులు తుమ్మలపల్లి శ్రీనివాస్, మాదాసి రాంబాబు, సాయిలి ప్రభాకర్, కందికొండ రాజ్ కుమార్, తోట కమలాకర్, నల్లా సురేష్ బాబు, గారంపెల్లి రమేష్, రాజేశ్వర్‌రావు, భాస్కర్, సంతోష్, తిరుపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 12న జాతీయ నులిపురుగుల దినోత్సవం : కలెక్టర్



నవతెలంగాణ-వరంగల్

పిల్లల్లో నులిపురుగులనునివారించేందుకు ఈనెల 12న 14వ జాతీయ నులి పురుగుల నిర్మూల న దినోత్సవం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నులిపురుగులు ఉన్నట్లయితే రక్త హీనత, పోషకాహార లోపం, ఆకలి లేకపోవడం, కడుపునొప్పి వంటి వాటితో బాధపడతారన్నారు. జాతీయనులిపురుగులదినోత్సవాన్ని సంబంధిత శాఖల అధికారు లు సమన్వయం తో విజయవంతం చేయాలని కోరారు. జిల్లాలో ఒక సంవత్సరము నుండి 19ఏళ్లున్న 1,90,718 మంది అంగ న్వాడి సెంటర్లలో,ప్రభుత్వ, ప్రైవేట్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో జూనియర్ కళా శాలలో పిల్లలనుగుర్తించ డం జరిగిందని, వీరందరికీ జాతీయ నులిపురుగుల దినో త్సవం నాడు ఆల్బెండజోల్ మాత్రలు ప్రణాళిక బద్దంగా అందించాలని తెలిపారు. వరంగల్ జిల్లా లో 1810 ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో, కళాశా లలు సంక్షేమ వసతి గహాలులో 1,90,718 మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు అందిస్తున్న ట్లు తెలిపారు. నులిపురుగుల వ్యాధికి గురి అయి న పిల్లలతో ఎదుగుదల ఉండకపోవడం, రక్తహీ నత రావడం, మానసిక ఎదుగుదల లేకపోవడం, చదువుపై శ్రద్ధ తగ్గిపోవడం, హాజరు శాతంతగ్గిపోవడం, పోషకాహారం లోపంతో వచ్చే వ్యాధులు రావడం, చిరాకు, ప్రతి విషయాన్ని మర్చిపోవడం, మొదలగు లక్షణాలతో వారిలో జిజ్ఞాస లోపించి బలహీనులుగా తయారయ్యే అవకాశము ఎక్కు వగా ఉంటుందని, నులి పురుగుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి కొన్ని సలహాలు సూచనలు చేయడం జరిగిందని, వ్యక్తి గత, పరిసరాల పరిశుభ్రత, ఆకు కూరలు గాని పండ్లు తినే ముందు మంచినీటితో కడిగిన తర్వా త తీసుకోవాలని, తద్వారా నులిపురుగుల భారి నుండి కాపాడుకోవచ్చని తెలిపారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి విద్య, వైద్య, ఐసీడీఎస్, వాలంటరీ ఆర్గనైజేషన్, సంబంధిత డిపార్ట్మెంట్‌లు సమన్వయంతో పనిచేయాలని, పిల్లలు భోజనం చేసిన తర్వాత ఈ ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాల్సిందిగా చెప్పా రు. ఈ టాబ్లెట్లు వేసుకోవడం వలన ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే సంబంధిత వైద్య సిబ్బందిని సంప్రదించి తగిన వైద్య సహాయం పొందగలరని అన్నారు.

ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకట రమణ, సీఈఓ,జెడ్ పీ రామ్ రెడ్డి తదితరులు

మతోన్మాద బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

- సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కుమారస్వామి

నవతెలంగాణ-నర్సంపేట



రాబోయే ఎన్నికల్లో మతోన్మాద బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొరబోయిన కుమారస్వామి అన్నా రు. గురువారం బుర్రి ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో కొరబోయిన కుమారస్వామి మాట్లాడుతూ పదేండ్లగా దేశాన్ని పాలిస్తున్న నరేంద్ర మోడి నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కారుచౌకగా కార్పొరేట్ మిత్రులైన ఆదాని అంబానీలకు దోచి పెడుతూ ప్రజలపై విపరీతమైన భారాలు మోపుతున్నాడన్నారు. ఎన్నికలకు ముందు నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని ఈ ప్రతి యేటా 2 కోట్ల ఉ ద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఉద్యోగాలు కల్పించక పోగా ఉన్న ఉద్యో గాలను ఊడకొట్టి ప్రభుత్వ రంగసంస్థలు ప్రైవేట్ పరం చేశాడని విమర్శిం చారు. మరో వైపు నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కుంటున్నారని ఆందో ళన వ్యక్తం చేశారు. నిరుద్యోగం, పెరుగు తున్న అధిక ధరలతో మోడి ప్రభుత్వంపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వస్తుందనీ వ్యతిరేకత నుండి ప్రజల దష్టిని మళ్లించి తిరిగి అధికారం లోకి రావడానికి దేశంలో మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారని అన్నారు. నిన్న కేంద్ర ఆర్థిక మంత్రి పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారెడి తప్ప సామాన్యులకు అనుకూలమైన బడ్జెట్ కాదన్నారు. ఈ బడ్జెట్లో దేశానికి అన్నం పెట్టే రైతులకు ఇచ్చే ఎరువుల సబ్సిడీ లో కోత విధించడం ఎంతవరకు సమంజసం ప్రశ్నించారు. పేదల కడుపు కొట్టే విధంగా ఉపాధి హామి నిధుల్లో కోతవిధించారన్నారు. ఈ క్రమంలో ప్రజా వ్యతిరేక, రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక నరేంద్ర మోడి నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వాన్ని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించితే తప్పా మరో మార్గం లేదన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల నాయకులూ కే. శ్రీనివాస రెడ్డి, ఎస్కే అన్వర్, కత్తి కట్టయ్య, పెండ్యాల సారయ్య, కమతం వెంకటేశ్వర్లు , రాజులపాటి సూరయ్య, భోసిక మొగలి, రుద్రారపు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అన్నీ సాధ్యమే : డీఈఓ

- వీర్‌గాథా విజేత కీర్తి ప్రసన్నకు ఘన సన్మానం


నవతెలంగాణ-చెన్నారావుపేట



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులు అసాధ్యాలను సుసాధ్యం చేస్తూ ముందుకుసాగుతారని జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పరపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో హెచ్‌ఎం టీ.జయ ఆధ్వర్యంలో నిర్వహించిన వీర్‌గాథ విజేత కీర్తి ప్రసన్న సన్మాన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన ఉప్పరపల్లి ఖ్యాతిని ఢిల్లీ వరకు తీసుకెళ్లి విద్యార్థులకు కీర్తి ప్రసన్న స్ఫూర్తిగా నిలిచిందన్నారు. 1.37 కోట్ల మంది విద్యార్థుల నుండి సూపర్ 100 విజేతగా నిలవడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. ఆత్మవిశ్వాసంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని, తగిన విధంగా ప్రోత్సాహాన్ని అందిస్తామని డిఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి వాడపల్లి సుధీర్ బాబు, జిల్లా పరీక్షల బోర్డు కార్యదర్శి కష్ణమూర్తి, ఎంఈఓ రత్నమాల, మండల విద్యాశాఖ నోడల్ అధికారి సరళ, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం పాపమ్మ గెజిటెడ్ హెడ్మాస్టర్లు సలీం, రవీందర్, ప్రభాకర్‌రావు, జన్నపురెడ్డి ఉమారాణి, గైడ్ టీచర్ మాధవి, కీర్తి ప్రసన్న తల్లి దండ్రులు అరుణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

అగ్రహం పహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పరకాల



అగ్రహం పహాడ్ గ్రామ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర వాల్‌పోస్టర్‌ను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి శుక్రవారం పట్టణంలో ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 21 నుండి 23 వరకు జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర వైభవంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లను చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా అధికారులు స్థానిక పూజారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు. అనంతరం స్థానిక అగ్రహం పహాడ్ జాతర పూజారులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని శాలువాతో సన్మానించి ప్రసాదాలను అందజేశారు.

గ్రామాల్లో పాలకవర్గ వీడ్కోలు సమావేశాలు

నవతెలంగాణ-ఖానాపురం



మండలంలోని ఖానాపురం, బుధరావుపేట గ్రామాల్లో సర్పంచ్, పంచాయతీ పాలకవర్గం పదవీకాలం గురువారం నాటికి ముగియడంతో శుక్రవారం పాలకవర్గ వీడ్కోలు సమావేశాలు ఏర్పాటు చేసుకున్నారు. ఐదేళ్ల కాలంలో గ్రామంలో చేసినఅభివృద్ధి పనులను నెమరు వేసుకున్నారు. గ్రామ అభివద్ధికి సహకరించిన పంచాయతీ సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు, ఉన్నత అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం సర్పంచ్, పాలకవర్గ సభ్యులకు పంచాయతీ కార్యదర్శులు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, ఉప సర్పంచ్ మేడిద కుమారస్వామి, బిల్ కలెక్టర్ ప్రసాద్, రాములు, రవిబాబు, ఆఫీస్ సబర్డినేట్ షఫీ, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-మట్టెవాడ

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులందరికీ నేషనల్ హెల్త్ మిషన్ ఆల్ క్యాడర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు. శుక్రవారం వరంగల్ డీఎంహెచ్ఓ కే.వెంకటరమణకు వినతి పత్రం అందజేశారు. ఫిబ్రవరి 16 తారీకు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఒక్కరోజు సమ్మె చేస్తున్న సందర్భంగా సమ్మెలో ఎన్హెచ్ఎం ఉద్యోగులు కూడా పాల్గొంటున్నారని తెలిపారు. ఎన్‌హెచ్‌ఎం ఆల్ క్యాడేర్స్ ఉద్యోగులు అందరూ తప్పనిసరిగా సమ్మెలో పాల్గొనాలని ఏఐటీయూసీ ట్రేడ్ యూనియన్ నేషనల్ హెల్త్ మిషన్ అల్ క్యాడర్స్ ఉద్యోగుల సంఘము తరుపున కోరారు. ఈ కార్యక్రమంలో నూర సంపత్ కుమార్, శ్యాం కుమార్, మురళీ, పర్వీ తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్లు శివారు గడ్డపార తండా (ఉద్యాతండా) కు చెందిన బో బీక్య అనే రైతు తన సొంత భూమిలో గత నెల రోజుల నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా హిటాచి మిషిన్, టిప్పర్లతో మట్టిని తవ్వుతున్నాడు. తండా శివారులోని ఆంజనేయ టెంపుల్ వెనకాలే తన సొంత భూమికి ఆనుకొని ఉన్న గుట్టను సైతం గత వారం రోజుల నుంచి తవ్వకాలు జరిపి ఆయన చదును చేస్తూ కొంత మొరంను వరంగల్ తదితర ప్రాంతాలకు విక్రయిస్తున్నాడని స్థానికులు ఆరోపించారు. సంబంధిత అధికారులు వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని తండావాసులు, చుట్టుపక్కల రైతులు కోరుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక తహసీల్దార్ టి.వెంకటస్వామి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టినట్లు తెలిపారు. ఈ విషయం పై తహశీల్దార్‌ను శుక్రవారం 'నవతెలంగాణ' వివరణ కోరగా తన స్వంత భూమి రెండున్నర ఎకరాల్లో సర్వే నెంబర్ 705 లోనే తవ్వకాలు జరిపినట్లు తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా తవ్వకాలు జరుపుకోవడం చట్ట విరుద్ధమని వెంటనే సంబంధిత ఏడి మైనింగ్ అండ్ జియాలజీ అధికారులతో అనుమతి తీసుకోవాలన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నాయిని శంకుస్థాపన



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

జీడబ్ల్యుఎంసీ పరిధిలోని 9,10 డివిజన్లలో నూతనంగా నిర్మించతలపెట్టిన సీసీరోడ్లు, డ్రైనేజీ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్లతో కలిసి శంకుస్థాపన చేశారు. 9వ డివిజన్లో వైస్రాయిబార్ నుండి ఐక్య ఫంక్షన్ హాల్ వరకు రూ.50లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు డ్రైనేజీ పనులు, 10వ డివిజన్లోని లక్ష్మీపురంలో రూ.30 లక్షలు వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ నిర్మాణం తోపాటు కార్పొరేటర్ ఫండ్ తో డివిజన్లో పలు అభివద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అభివద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకన్న, వేముల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ నసీం జహాన్, ఎస్.కుమార్‌యాదవ్, మొహమ్మద్ జాఫర్, బంక సరళ తదితరులు పాల్గొన్నారు.

తనిష్క్ జువెలర్స్‌కు చిన్న జీయర్‌స్వామి మంగళ శాసనములు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ అంబేద్కర్ సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రముఖ బంగారు వజ్రాభరణాల సంస్థ టాటా ప్రొడక్ట్ తనిష్క్ జువెల్లర్స్‌ను తనిష్క్ ఫ్రాంచెజి యశోద నారాయణ రావు ఆహ్వానం మేరకు శుక్రవారం త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి సందర్శించి లాంఛన ప్రారంభ ఉత్సవం సందర్భంగా మంగళ శాసనములుఅందించారు. చిన్న జీయర్ స్వామికి వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తనిష్క్ గ్రాండ్ లాంచ్ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేశారు. చిన్న జీయర్ స్వామి పర్యటన ఆద్యాంతం భక్తి పూర్వకంగా సాగింది. ఆభరణాల తయారీలో పాటిస్తున్న పారదర్శకతను టాటా స్వచ్ఛత ప్రమాణాన్ని పారదర్శకత గూర్చి ఫ్రాంచైజీ యశోద నారాయణరావు ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చార్టెడ్ అకౌంట్ పివి నారాయణరావు, గాందే ఉమాశంకర్, వినియోదారులు తదితరులు పాల్గొన్నారు.

జూడో పురుషుల మహిళల జట్టు ఎంపిక



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఫిబ్రవరి 5, 6 తేదీల్లో, పంజాబ్‌లోని, అమత్సర్ లోని గురునానక్ దేవ్ యూనివర్సిటీ లో జరుగు సౌత్ వెస్ట్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ జూడో పురుషుల మహిళా జట్టును ఎంపిక చేసినట్టు కేయూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య తెలిపారు, జూడో పురుషుల టీం లో టి.శరత్, బి.జైదీప్, టి.భువనేశ్వర్ సింగ్, ఎం.ధర్మిత్ నాయక్, పి.నాగేంద్ర, టి.రోహన్ సింగ్, ఎస్. సంజీవ్ ఉండగా జూడో మహిళా టీంలో ఎం.సుప్రియ,ఎస్.సిరిచందన, ఎన్.జాహ్నవి, ఇ.జ్ఞానవిఖిత, టి.అంకిత, జి.వాసంతి, డి.నక్షత్ర ఉన్నారు. వీరికి వ్యాయమ అధ్యాపకులు ఎ.రాజేష్ మేనేజర్‌గా వ్యవహరిస్తారని అయన తెలిపారు.

పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-హన్మకొండ

జిల్లాలోని పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని, బీఆర్ఎస్ కార్యకర్తలు పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ప్రతిడివిజన్ లో ముమ్మరంగా చేపట్టాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. తదనంతరం వినయ్ భాస్కర్ అదేవిధంగా టెలి కాన్ఫరెన్స్‌లో కేటీఆర్ మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకగా మండలి లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచే అభ్యర్థిని గెలిపించుకునేందుకై ప్రతి ఒక్కరు కషి చేయాలన్నారు. గతంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే కేసీఆర్ నాయకత్వంలో నిరుద్యోగులకు 2లక్షల 30వేల ఉద్యోగాలను భర్తీ చేయడమే కాకుండా ఐటి రంగంలో 9లక్షల ఉద్యోగాలు, టీఎస్ ఐపాస్ విధానం ద్వారా విదేశీ పెట్టుబడులను తీసుకోచ్చి ప్రైవేటు రంగంలో పరిశ్రమల పెట్టడం ద్వారా సుమారు 17లక్షల ఉద్యోగాలను గత కేసీఆర్ ప్రభుత్వం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

రైతులు, పేద ప్రజలకు తీరనినష్టం

- ఉపాధిహామీపథకం నిర్వీర్యం చేసే కుట్ర
- బీకేఎంయూ జాతీయ కార్యవర్గ సభ్యులు వెంకట్రాములు



నవతెలంగాణ-హన్మకొండ

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ తో రైతు కూలీలకు, పేద వర్గాలకు తీవ్ర నష్టంజరు గుతుందని బికెయంయు జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు ఆవేదన వ్యక్తంచేశారు వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించేందుకు యూపీఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మోడి ప్రభుత్వం ప్రతి సంవత్సరము నిధులు కోత పెడుతూ ఆ పథకాన్ని రద్దు చేసేందుకు కుట్రలు పన్నుతున్నదన్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో ఈ పథకం కింద 98,468కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే 2022-23 ఆర్థిక సంవత్సరంలో 89,400 ఖర్చు చేసినట్టు చూపించారని 2023 -24 సంవత్సరంలో భారీ కోత విధించారని అన్నారు. ఆ సంవత్సరానికి సంబంధించి ఇంకా 15 వేల కోట్ల రూపాయలు బకాయిలే ఉన్నాయని 40 కోట్ల మందికి పనులు కల్పించే ఉపాధి పనులకు రెండు లక్షల 70 వేల కోట్లు కేటాయించాలని దేశవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తుంటే కేవలం 86 వేల కోట్లు మాత్రమే కేటాయించడం గ్రామీణ ప్రాంతాల పేదల ఎడల ప్రభుత్వానికి ఉన్నచిత్తశుద్ధిఎంతో తెలుస్తుందన్నారు. గ్రామాలతో పాటు పట్టణాల్లోని పేదలకు కూడా ఉపాధి పనులు కల్పించాలనిచేస్తున్న డిమాండ్ ను పట్టించుకోలేదన్నారు. ఈ బడ్జెట్ కార్పొరేట్ బడా పారిశ్రామికవేత్తలను , కుబేరులను మరింత కుబేరులుగా పేద వారిని మరింత పేదలుగా చేసేదిగా ఉందన్నారు. ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో పాలకులకు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత



నవతెలంగాణ-కమలాపూర్

తమతో కలిసి చదువుకున్న స్నేహితుడు ఆకస్మికంగా మృతిచెందగా ఆయన కుటుంబానికి ఎస్ఎస్‌సీ బ్యాచ్ మిత్రులు ఆర్థిక చేయూ తతో అండగా నిలిచారు. మండల కేంద్రానికి చెందిన గాజుల రాజేందర్ (టీ కొట్టు) అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా ఆక్స్ ఫర్డ్ 1998-1999 ఎస్ఎస్‌సీ బ్యాచ్ స్నేహితులు మృతుని భార్య సుజాతకు రూ.10వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుకిన చందర్, కుడికాల వెంకటేశ్వర్లు, పులికంటి రాజేందర్, రమేష్, మామిడాల సురేష్, కిన్నెర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త గ్రామీణబంద్ జయప్రదం చేయండి

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్



నవతెలంగాణ-ఆత్మకూరు

బిజెపి అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16 న గ్రామీణ రైతు బంధు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు. మండల కామారం గ్రామంలో తోట రాజేందర్ అధ్యక్షతన తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరల కంటే తక్కువకు అమ్మడం వల్ల ఏట రైతులు రూపాయలు 4 లక్షల కోట్ల నష్టపోతున్నారు నేటికీ పంటల ప్రణాళిక లేకపోవడంతో రైతులు పెట్టిన పెట్టుబడి రాక అప్పులు తీరక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు ఎస్ సి ఆర్ బి రిపోర్టు ప్రకారం ఏటా 10 వేల మందికి పైగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వీటి నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు దేశవ్యాప్తంగా కౌలు రైతుల సంఖ్య పెరిగినప్పటికీ వారి రక్షణకు కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు ఫలితంగా దేశంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యల్లో సగానికిపైగా కౌలు రైతులే ఉన్నారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా కిసాన్ మోర్చా, ఎస్‌కేఎం ఐక్య కార్యచరణ కమిటీల పిలుపు లో భాగంగా రైతులకు మద్దతుగా ప్రజలంతా భాగస్వామ్య లై ఈనెల 16న జరిగే గ్రామీణ రైతుల బందు ను జయప్రదం చేయాలని జిల్లా రైతాంగానికి పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు ఊరటి అంశాలరెడ్డి, తోట చంద్రశేఖర్, తోట కుమారస్వామి, గాదె రాజేందర్, చింతాకుల మహేందర్, రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా సామాజిక బాధ్యతగా పనిచేస్తా

- పట్టణాభివృద్ధికి ప్రజలు, అధికారులు సహకరించాలి
- మొదటి ప్రాధాన్యత సమస్యల పరిష్కారంపై దృష్టి
- మున్సిపల్ కమిషనర్, ఏఈలపై ఎమ్మెల్యే ఆగ్రహం



నవతెలంగాణ-పరకాల

పట్టణ అభివృద్ధిలో భాగంగా రాజకీయాలకి అతీతంగా సామాజిక బాధ్యతతో పనిచేస్తానని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మల్లారెడ్డిపల్లి వీధి, పశువులసంత, ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్, వేలం పల్లిరోడ్డులోని కోర్టు నుండి ప్రధాన వీధులుగా డ్రైనేజ్, రోడ్లను పరిశీలిస్తూ స్థానిక బస్టాండ్ కూడలిలోని చిరు వ్యాపారుల సమస్యలను తెలుసుకుంటూ వారి సమస్యల పరిష్కారానికై, స్థానిక ముస్లింల దర్గా మసీదుల సందర్శిస్తూ వాటి అభివృద్ధికై, హుజురాబాద్ రోడ్డులోని డాక్టర్ లలితా దేవి హాస్పిటల్ వద్ద డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉన్న దశ్యాలను పరిశీలిస్తూ, శ్రీనివాస కాలనీలో కల్వర్టు నిర్మాణ పనులను పరిశీలించి అనంతరం డాక్టర్ విజయపాల్ రెడ్డి హాస్పిటల్ వీధిలోని వ్యాపార, ఇండ్ల నిర్వాహకులతో సమస్యలను అడిగి తెలుసుకుని వాటి కషి చేస్తానని ,అదేవిధంగా రాజధాని సెంటర్ నుండి జయ టాకీస్ రోడ్డు లోని పలు వ్యాపార నిర్వాహకుల సమస్యలను తెలుసుకొని వాణి బుక్ సెంటర్ నుండి కూరగాయల మార్కెట్ కు చేరుకొని కూరగాయల మార్కెట్ అమ్మే వారి సమస్యలను అడగగా అనేక సమస్యలు దష్టికి రావడంతో స్థానిక మున్సిపల్ కమిషనర్ శేషు, ఏఈ వంశీకృష్ణను ఎలా బాధ్యతను విస్మరిస్తూ పనులు చేస్తున్నారు అని నిలదీస్తూ ప్రజలు మిమ్ములను క్షమించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా కూరగాయల మార్కెట్లో తరచూ దొంగతనాలు జరుగుతున్నాయని వారు ఫిర్యాదు చేయడంతో వెంటనే సీసీ కెమెరాలతో పాటు ప్రధాన గేటును మరొకటి ఏర్పాటు చేయాలని అధికారులను వెంటనే ఆదేశించారు. స్థానిక యూనియన్ బ్యాంక్ సమీపంలో డ్రైనేజీ వ్యవస్థ, అంబేద్కర్ సెంటర్లోని డ్రైనేజీ వ్యవస్థ, భూపాల్ పల్లి రోడ్డు లోని కనకదుర్గమ్మ గుడి ప్రక్కన డ్రైనేజీ, ఎంఆర్ రెడ్డి కాలేజ్ ఎదురుగా ఉన్న వీధిలోని డ్రైనేజీ, అదేవిధంగా పోచమ్మ గుడి వద్ద కార్నర్ డ్రైనేజీ వ్యవస్థను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి పరిష్కారం మార్గాన్ని వెతికి త్వరలోనే పనులు చేసేలా చర్యలు చేపట్టేలా అందరి సహకారంతో కషి చేస్తానని అన్నారు. అనంతరం విలేకరులతో స్థానిక మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి నివాసంలో సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సామాజిక బాధ్యతగా ప్రజలు రాజకీయ నాయకులు, అధికారులు కలిసి సహకరించినప్పుడే పట్టణ అభివద్ధి జరుగుతుందని అన్నారు. గత పాలకుల 10 ఏళ్ల పాలనలో పరకాల పట్టణ అభివద్ధి అస్తవ్యస్తంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు .పట్టణ అభివద్ధికి ప్రజలు, వివిధ రాజకీయ పార్టీలు ,అధికారులు సహకరించినప్పుడే సమస్యల పై పరిష్కారం జరుగుతుందని అప్పుడే అభివద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు.

అధికారులు, గత పాలకుల కబందస్తాలలో ఉండి పరకాల పట్టణ ప్రాంతాన్ని డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారై వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితికి దారితీసారని మండిపడ్డారు. దామెర చెరువు కట్ట కింద బేస్ లెవెల్ సిల్ లెవెల్ పనులు సరిగా జరగక డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని చిన్న వర్షం పడితే చాలా ప్రధాన కూడలితోపాటు వివిధ కాలనీలు జలమయమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పకనే అర్థమవుతుందని అధికారులపై మండిపడ్డారు.

స్థానిక మున్సిపల్ కమిషనర్ శేషును అవసరం మేరకు అస్తవ్యస్తమైన డ్రైనేజీ వ్యవస్థను పరిష్కరించే దిశలో డ్రోన్ సర్వే చేయించాలని అందుకు కావలసిన సౌకర్యాలను పొందుపరచుకోవాలన్నా రు. వచ్చే వర్షాకాలంలోపు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ,మళ్లీ పొరపాట్లు జరగకుండా చరిచేసే దిశలో బాధ్యతగా పనిచేయాలని అందుకు నా వంతు సహాయ సహకారాలు తప్పకుండా అందిస్తానన్నారు. పట్టణ అభివద్ధి ధ్యేయంగా ప్రజలు, అధికారులు సహకరిస్తే ముందుకు వెళ్తానని అందుకు ఈనెల 7న రెవెన్యూ, ఇరిగేషన్ ,మున్సిపాలిటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పట్టణ అభివద్ధికి ప్రణాళిక రూపకల్పన చేస్తానని అన్నారు. పట్టణ అభివద్ధికి ,సామాజిక బాధ్యతగా రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించినప్పుడే పట్టణ అభివృద్ధి జరుగుతుందని, అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వహించిన ప్రజా అభివద్ధికి అడ్డుపడిన ఎవర్ని ఉపేక్షించేది లేదని పలు ప్రధాన కూడలను సందర్శిస్తూ పరిశీలించినప్పుడు అనేక సమస్యలు దష్టికి రావడంతోమున్సిపల్ కమిషనర్,ఏఈలు ఎందుకు విధులు నిర్వర్తిస్తున్నారు. కనీస పరిజ్ఞానం లేకుండా నాయకుల దోపిడీకి సహకరిస్తే పట్టణ అభివద్ధి ఇలానే కుంటుపడుతుందని మండిపడుతూ మరల ఇలాంటివి పునరుతం కావద్దని చురుకలు అంటించారు .

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ షో ద అనిత వైస్ చైర్మన్ రేగురు జయపాల్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు కొయ్యడ శ్రీనివాస్, కటకూరి దేవేందర్ రెడ్డి ,బుర్ర దేవేందర్‌గౌడ్, పరమేశ్వర్, చంద్రమౌళి ,మల్లారెడ్డి ,స్థానిక వార్డు కౌన్సిలర్లు జయమ్మ, ఒంటేరు సారయ్య, సుజాత సాయి తిరుపతి రెడ్డి,రజిని నవీన్, జ్యోతి అనిల్ ,బండి సదానందం, మున్సిపాలిటీ కార్యాలయంలోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు సువర్ణావకాశం : ఎమ్మెల్యే నాయిని



నవతెలంగాణ-హన్మకొండ

యువత రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న జాబ్ మేళాను ఉపయోగించుకుని స్థిరపడాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హన్మకొండ జవ హర్ లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం యువజ న సర్వీసుల శాఖ ఆధ్వ ర్యంలో మెగాజాబ్ మేళా నిర్వహించగా ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథు లు గా ఎమ్మెల్యే నాయిని, హ న్మకొండ జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, శుక్లాలు హాజరయ్యారు. ఎమ్మె ల్యే రాజేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ హన్మకొండలో జాబ్ మేళ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని జాబ్ మేళాలో పాల్గొంటున్న 65 పైగా కంపెనీలు సుమారు 5000 వరకు పైగా ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు. వివిధ కంపెనీలు ఉద్యోగ అవకాశాల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్ళకుండా స్థానికంగా ఇక్కడే విద్యావకాశాలు కల్పించడం జరిగిందని, యువతలో నైపుణ్యాలను వెతికి తీసేందుకు, యువతకు ప్రభుత్వ ప్రైవేట్ రంగ సంస్థల్లో స్థానికంగా పెద్ద సంఖ్యలో ఉపాధి కల్పించడం జరుగుతుంది. యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతను ఆదుకోవడం కోసం ఇలాంటి మరిన్ని జాబ్ మేళాలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని అన్నారు.

గొర్రెలు, మేకల పెంపకందారులకు అండగా ప్రభుత్వం

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



నవతెలంగాణ-హన్మకొండ

గొర్రెలు మేకల పెంపకం దారులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని వారి సమస్యలు అలాగే. గొర్ల పంపిణీ పథకాన్ని ముఖ్యమంత్రిగా దష్టికి తీసుకుపోతానని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ముద్రించిన క్యాలెండర్, డైరీని నాయిని ఆవిష్కరించారు .అనంతరం ఆయన మాట్లాడుతూ గొల్ల కురుమలు ఎదుర్కొంటున్న సమస్యలు. గొర్ల పంపిణీ పథకాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా కషి చేస్తానని హామీ ఇచ్చారు. గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లింగయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకం ప్రారంభించి జిల్లాలో 21.236 లబ్దిదారులను.ఎంపిక చేసి 14, 874 మందికి పంపిణీ చేసి మిగిలిన 6084 మంది మిగిలి ఉన్నారు. ఇందులో 2251 మంది తో డీడీలు కట్టించి 1134 మందికి పంపిణీ చేసి మిగిలిన 1117 మందికి పంపిణీ చేయకుండా మోసం చేసి. అప్పులు తెచ్చి డీడీలు కట్టి.రెండు సంవత్సరాలు అవుతున్నది గొల్ల కురుమలకు.అప్పులు పెరుగుతున్నాయి తప్ప గొర్ల పంపిణీ జరగలేదని అన్నారు. గొర్ల పంపిణీ వెంటనే నగదు బదిలీ ద్వారా ప్రారంభించాలని 50 సంవత్సరాలు దాటిన గొర్ల కాపరులకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని ప్రమాదవశాత్తు మరణించిన గొర్ల కాపరులకు 10 లక్షల ఎక్స్ గ్రేషియో ఇవ్వాలని,గొర్రెలు. మేకలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.

సానుకూలంగా స్పందిస్తూ మీ సమస్యలను ప్రభుత్వం. ముఖ్యమంత్రి గారి దష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యేలను కలిసి ప్రతినిధి బృందంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్యదర్శి బంక సంపత్ యాదవ్, గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్‌యాదవ్, సంఘం జిల్లా నాయకురాలు బంక సరళ యాదవ్, గణేష్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కిట్స్ విద్యార్థుల దుర్మరణం





నవతెలంగాణ-హసన్‌పర్తి / హనుమకొండ చౌరస్తా

రోడ్డు ప్రమాదంలో కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు గురువారం రాత్రి మృతి చెందినట్లు కేయూ ఇన్‌స్పెక్టర్ ముసుకు అబ్బయ్య తెలిపారు. ఇన్‌స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ చదువుతున్న హనుమాన్ నగర్ డబ్బాలకు చెందిన బొజ్జ విశ్వతేజ, కొమటిపల్లికి చెందిన తిప్పని సూర్యతేజ అను ఇద్దరు విద్యార్థులతో పాటు మరో విద్యార్థి ముగ్గురు కలిసి ఒకే బైక్ మీద గురువారం రాత్రి కళాశాలకు వెళ్లి తిరిగి ఇంటికి బయలుదేరారు. మార్గమధ్యలో కేయూ పోలీసు స్టేషన్ సమీపంలోని ఇండియన్ ఆయిల్ బంకు ఎదురుగా వీరు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనం వేగంగా డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో బొజ్జ విశ్వతేజ, తిప్పని సూర్యతేజ అనే విద్యార్థులకు తీవ్రగాయాలు అయ్యాయి. దీంతో వెనకాలేవస్తున్న వీరి స్నేహితులు గాయపడిన వారిని మెరుగైన చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలించారు. దీంతో ఇద్దరు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతుల కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ ముసుకు అబ్బయ్య తెలిపారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు కూడా కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్నట్లు పోలీసులు తెలిపారు. చేతికి అందివచ్చిన ఇద్దరు విద్యార్థులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం అటు తల్లిదండ్రులను స్థానికులను కలచివేసింది.

టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కమిటీ





నవతెలంగాణ-ఐనవోలు

కక్కిరాలపల్లి ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఐనవోలు మండల శాఖ నూతన కమిటీని జిల్లా కార్యదర్శి సిఎస్ఆర్ మల్లిక్ పర్యవేక్షణలో ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులుగా ఎ.రవీందర్ (పీఎస్-గర్మిళ్ళపల్లి), ప్రధాన కార్యదర్శి బి.బ్రహ్మచారి (పీఎస్-రాంనగర్, కోశాధికారిగా బి.నర్సింహులచార్యులు (పీఎస్-వనమాల కనిపర్తి), ఉపాధ్యక్షులుగా ఆర్.పరమేశ్వర్ (పీఎస్-పున్నేలు), కే.పద్మలత (పీఎస్-కక్కిరాలపల్లి), కార్యదర్శులుగావిజయభాస్కర్‌రెడ్డి (పీఎస్-పెరుమాండ్లగూడెం), ఎస్.వెంకటనారాయణ (ఒంటిమామిడిపల్లి), జె.సురేఖ (పీఎస్-కక్కిరాలపల్లి), జ్యోతి (పీఎస్-నందనం), ఆడిటర్ బీ.రాము (యూపీఎస్-గర్మిళ్లపల్లి)లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మరో జిల్లా కార్యదర్శి చుంచుకాల లింగారావు, టీఎస్ యుటిఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

కాజీపేట రైల్వే భవిష్యత్తుకు పోరాటానికి సిద్ధం



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట ను రైల్వే పరంగా భవిష్యత్తులో అభివద్ధి సాధించడం కొరకు తెలంగాణ రైల్వే జేఏసీ సమిష్టి పోరాటం చేయడానికి సిద్ధంగా ఉందని తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ కొండ్ర నర్సింగరావు, కన్వీనర్ దేవులపల్లి రాఘవేంద్ర అన్నారు, రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో కాజిపేట్ రైల్వే ఓల్డ్ మిక్సిడ్ హై స్కూల్ గ్రౌండ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కొండ్ర నర్సింగరావు, దేవులపల్లి రాఘవేందర్ మాట్లాడుతూ కాజిపేట్ రైల్వే డివిజన్ ఆకాంక్ష కోసం 2007 లో కడిపికొండ బ్రిడ్జి నుండి వరంగల్ అజంజాహి మిల్లు వరకు గద్దర్ చేసిన పాదయాత్ర స్ఫూర్తి తో తెలంగాణ రైల్వే జేఏసీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం కోరకు ఏర్పాటు చేసినప్పటికి కాజిపేట రైల్వే పరంగా అభివద్ధి కోరకు జేఏసీ ఎన్నో పోరాటాలు చేస్తుందని, గద్దర్ ఆశయాసాధనలో ముందుకు సాగుతూవుందన్నారు. ఎమ్మెల్సీగా కోదండరాంను కొన్ని రాజకీయ పార్టీలు అడ్డుకోవడాన్ని రైల్వే జేఏసీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కాజీపేటలో నూతనంగా నిర్మాణం చేసిన రైల్వే హాస్పిటల్ భవనన్ని సబ్ డివిజనల్ హాస్పిటల్ గా ప్రకటించకుండా అప్ గ్రేడ్ పాలిక్లినిక్ గా ప్రకటన చేయటం శోచనీయమని, వెంటనే అట్టి భవనాన్ని సబ్ డివిజనల్ ఆసుపత్రిగా ప్రకటించి పూర్తిస్థాయిలో డాక్టర్లు సిబ్బంది నియామకాలు చేసి మెరుగైన వైద్యం కార్మికులకు అందించాలని రైల్వే ఉన్నతాధికారులకు డిమాండ్ చేశారు.

పార్లమెంట్ సమావేశాల్లో కాజీపేటను డివిజన్‌గా ప్రకటించి, కాజీపేట రైల్వే వ్యాగిన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ను రైల్వే కోచ్ ఫ్యాక్టరీగా అప్ గ్రేడ్ చేయాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రైల్వేజేఏసీ కాజీపేట భవిష్యత్తు నిర్మాణం కోరకు సమిష్టి పోరాటానికి సిద్ధం ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జేఏసీ వైస్ చైర్మన్లు సంతోష్ కుమార్, గుర్రపు సుధాకర్ రావు, శ్రీనుబాబు, కో- కన్వీనర్లు రమేష్, మహేష్, దేవదాసు, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

రేస్ ఎనర్జీ బ్యాటరీ స్వాపింగ్ స్టేషన్‌ను ప్రారంభం



నవతెలంగాణ-హన్మకొండ

హన్మకొండ ములుగు రోడ్డు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన రేస్‌ఎనర్జీ బ్యాటరీ స్వాపింగ్ స్టేషన్‌ను శుక్రవారం వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ఎవరిపై ఆధార పడకుండా స్వశక్తితో షాప్‌ను ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో 30వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజయ్య యాదవ్, తోట పవన్, అహ్మద్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్‌పై గ్రామస్తులకు అవగాహన సదస్సు



నవతెలంగాణ-తరిగొప్పుల

మండలంలోని అక్కరాజుపల్లిలో బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గ్రామంలో నీటి శుద్ధీకరణ ప్లాంట్ ఏర్పాటు కోసం అవగాహన కల్పించడానికి శుక్రవారం రెయిన్‌బో యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకం రాజు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు వై.బాలమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మానవుడి మనుగడలో నీటి ప్రాముఖ్యతను గ్రామస్తులకు వివరించారు. అనంతరం నీటి శుద్ధీకరణ ప్లాంట్ ఏర్పాటు కోసం గ్రామస్తులకు అవగాహన కల్పించి, పదిమందితో కూడిన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అమరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అమీర్ శెట్టి వీరేందర్, జొన్న గొని కిష్టయ్య, రామరాజు, వీరన్న, ఐలయ్య, గాలి రాజు, పలుచని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశ్రీ సమ్మయ్యను సన్మానించిన మందకృష్ణ



నవతెలంగాణ-దేవరుప్పుల

చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యను కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ అవార్డు ఇచ్చి కళలను ప్రోత్సహిస్తున్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం సమ్మయ్య నివాసంలో ఆయనను శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అడుగంటుతున్న చిందు యక్షగాన కళలను ఇప్పుడు దేశానికి పరిచయం చేసినట్టైందన్నారు. ఇలాంటి కళాకారులకు ప్రోత్సాహాలు అందించి ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు పడమటిరెడ్డి నంసింహ, నాయకులు అందె యాకన్న, ఎడవెల్లి సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ పథకం పనుల పరిశీలన

- కూలీలను సన్మానించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ జిల్లా (స్థానికసంస్థలు) అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్ శుక్రవారం జనగామ మండలంలోని పెదరాంచర్ల గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులను జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం దినోత్సవం సందర్భంగా కూలీలను ఆయన సన్మానించారు. అక్కడే పనులు జరుగుతున్న స్థలంలోనే కేక్‌కట్ చేశారు. అక్కడి నుండి నేరుగా బచ్చన్నపేట మండలం ఆలింపురం గ్రామంలో ఏర్పాటు చేసిన హరితహారం నర్సరీని సందర్శించి పనులను పర్యవేక్షించారు. అంతకుముందు కార్యాలయంలో తస్రాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ రంగాచారి, జెడ్పీ సీఈఓ అనిల్‌కుమార్, డిఆర్డిఓ మొగులప్ప, అధికారులు పాల్గొన్నారు.



సేవాలాల్ జయంతి విజయవంతం చేయాలి

- యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు రాజేష్ నాయక్

నవతెలంగాణ-పాలకుర్తి

ఫిబ్రవరి 15న జరిగే సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ధారావత్ రాజేష్ నాయక్ గిరిజనులను కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు లావుడియా భాస్కర్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండలాధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్‌లు మాట్లాడుతూ ఈనెల 15న జరిగే సేవాలాల్ జయంతి వేడుకల సందర్భంగా ఈనెల 4 ఆదివారం జయంతి వేడుకల నిర్వహణ కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్వహణ కమిటీ ఏర్పాటుకు నియోజకవర్గంలోని గిరిజనులందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండలాధ్యక్షులు ధారావత్ సురేష్ నాయక్, తొర్రూర్ మండల ఎస్టి సెల్ అధ్యక్షులు జాటోతు రవి నాయక్, దేవరుప్పుల ఎస్టి సెల్ అధ్యక్షులు సజ్జన్ నాయక్, నియోజక వర్గ యూత్ కార్యదర్శి రాము నాయక్, ఉప సర్పంచ్ హరినాయక్, మహేందర్ నాయక్, సోమ్లు నాయక్, మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, సీనియర్ నాయకులు రవి నాయక్, శ్రీను నాయక్, సురేష్ నాయక్, దేవేందర్ నాయక్, అనిల్ నాయక్, దస్రు నాయక్, సుధాకర్ నాయక్ సోములు నాయక్, యాకు నాయక్, రవీందర్ నాయక్, హతిరం నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్ ప్రాక్టికల్స్‌కు 8 మంది గైర్హాజర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రెండు రోజుల క్రితం ప్రారంభమైన ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలకు శుక్రవారం 8 మంది విద్యార్థులు గైరాజరైనట్టు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి భైరు శ్రీనివాసు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 443 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 435 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని, ఒకేషనల్ పరీక్షలకు 536 మంది విద్యార్థులకు 476 మంది విద్యార్థులు హాజరయ్యారని, 60 మంది గైరాజరైనట్లు పేర్కొన్నారు. మధ్యాహ్న పరీక్షలకు 337 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 330 మంది హాజరైనట్లు, ఒకేషనల్ పరీక్షలకు 501 మంది విద్యార్థులకు 475 మంది హాజరైనట్లు ఆయన తెలిపారు. శుక్రవారం ఆయన స్టేషన్‌ఘనుపూర్‌లోని వివేకనంద ఒకేషనల్ జూని యర్ కాలేజీ, పాలకుర్తిలోని సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ కళాశాలలో జరుగుతున్న పరీక్షలను పర్యవేక్షించినట్లు తెలిపారు.

రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక



నవతెలంగాణ-జఫర్‌గడ్

జనగామలోని క్రిస్టన్ కళాశాలలో జనవరి 30న జరిగిన జనగామ జిల్లా స్థాయి 9వ జూనియర్ సాఫ్ట్ బోల్ సెలక్షన్స్‌లో మండలంలోని తిమ్మంపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో జరిగిన ఎంపికలలో బాలికల విభాగంలో మార్క పూజ, లకావత్ లావణ్య, తౌటి నిఖిత, తౌటి శృతి, నూకల సహస్ర, వడి స్వాతి, పెండ్లి నికిత, మాచర్ల రిషిత, బుల్లె స్పందన రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇనుగాల ఇంద్రసేనారెడ్డి,వ్యాయామ ఉపాధ్యాయులు కొండా రవి తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలు ఈనెల 3, 4న మెదక్ జిల్లాలోని తూప్రాన్‌లో జరగనున్నాయి. పోటీలకు ఎంపికైన విద్యార్థినిలను జెడ్పిటిసి ఇల్లందుల బేబీ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మంద మల్లేష్, పాఠశాల శాశ్వత క్రీడాదాత చాడ ప్రవీణ్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందిస్తూ రాష్ట్ర స్థాయిలో విజయం సాధించి జనగామ జిల్లాకు పేరు తేవాలని కోరారు.

చుక్కా రామయ్య ఫౌండేషన్ సహాయం

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి గ్రామానికి చెందిన గుంటుపల్లి కుమార్ అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందడంతో శుక్రవారం డాక్టర్ చుక్కారామయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయంతో పాటు బియ్యం నిత్యవసర సరుకులను అందజేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మాచర్ల పుల్లయ్య మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలను ఆదుకునేందుకు ఫౌండేషన్ కృషి చేస్తుందని తెలిపారు. ఫౌండేషన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి భైరు భార్గవ్, మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య, ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు గాదపాక భాస్కర్,కామారపు సునీల్, యాకూబ్ రెడ్డి, భాస్కర్, శ్రీనివాసరావు, ఏడవెల్లి దండయ్య, కుమార్, పాస్టర్ మహేందర్, సంపత్, పన్నీరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



దళితబంధు పేరుతో వసూళ్లు..!?

తిరిగి ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి ఫాంహౌజ్ ముందు ఆందోళన

నవతెలంగాణ-నర్మెట్ట

ఉమ్మడి మద్దూరు మండలంలోని దళితుల వద్ద తీసుకున్న దళితబంధు మంజూరు కొరకు తీసుకున్న డబ్బులను తిరిగి ఇవ్వాలని కోరుతూ నర్మెట మండలం హన్మంతాపూర్ గ్రామం దొర్లగడ్డతండాలో ఉన్న జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఇంటి ముందు సిద్ధిపేట జిల్లా మద్దూరు, దుళ్మెట్ట ఎంపీపీ బద్దిపడిగ కృష్ణారెడ్డి అధ్వర్యంలో పలు గ్రామాల వారు శుక్రవారం నిరసన వ్యక్తంచేశారు. మద్దూరు ఎంపీపీ బద్దిపడిగ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి మండలం నుండి 12 మంది దగ్గర దళిత బంధు మంజూరు కొరకు ఒక్కొక్కరి వద్ద రూ లక్ష వసూలు చేసి తానే స్వయంగా ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి ఇచ్చానని తెలిపారు. దానికి సంబంధించిన డబ్బులు తిరిగి ఇవ్వాలని చెబితే కొద్ది రోజులుగా రేపుమాపు అంటూ తిప్పుతున్నాడని పేర్కొన్నారు. వెంటనే తమ వద్ద తీసుకున్న కబ్బులు ఇవ్వాలని వారు ఫాంహౌజ్ గేటు ముందు నిరసన వ్యక్తం చేసి నినాదాలు చేశారు. ఇదిలా ఉండగా గతంలోనే దళితబంధు దరఖాస్తుదారుల వద్ద అక్రమంగా పసూళ్లకు పాల్పడవద్దని అప్పటి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగపవడ్డి ప్రెస్మీట్ పెట్టి మరీ ప్రజాప్రతినిధులు, నాయకులను హెచ్చరించారు. అక్రమ వసూళ్లకు పాల్పడితే చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే హెచ్చరించారు. అయినా గతంలోనే మద్దూరు మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు స్థానిక ఎంపీపీ కృష్ణారెడ్డిపె దళితబంధులో వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపించారు. నర్మెట్ట ఎస్సై శ్రీకాంత్ ఫిర్యాదు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారికి తెలిపారు.



తిన్నంటి వాసాలు లెక్కబెట్టే కృష్ణారెడ్డి : లెనిన్

మద్దూరు ఎంపీపీ కృష్ణారెడ్డి దళితుల దగ్గర దళిత బంధు ఇప్పిస్తానని లక్ష రూపాయల చొప్పున మద్దూరు దుల్మెట్టా మండలంలో వసూలు చేసి చేశారు. వాళ్ళు ఇప్పుడు తిరగబడడంతో జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరికి ఇచ్చానని తాను తప్పించుకోవడానికి ముత్తిరెడ్డి పేరు చెప్పి తప్పించుకుంటున్నాడు. ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కృష్ణారెడ్డిని తన సొంత కొడుకు లాగా చూసుకొని మద్దూరు మండలంలో వార్డ్ మెంబర్‌గా కూడా గెలవని కృష్ణా రెడ్డిని ఎంపీపీ అవకాశం ఇచ్చి ఎంపిపిగా చేస్తే ఈరోజు ముత్తిరెడ్డిని కించపరచే వాఖ్యలు మాట్లాడితే ఊరుకునేలేదని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు లెనిన్ హెచ్చరించారు.

యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయం

- విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత
- పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తాం
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి నియోజకవర్గంలో ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయమని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. ఫిబ్రవరి 3న పుట్టినరోజును పురస్కరించుకొని శుక్రవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి **'నవతెలంగాణ'**తో మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రోత్సాహంతో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి చేస్తానని తెలిపారు. పాలకుర్తి నియోజక వర్గంలో విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత నిచ్చి అభివృద్ధి చేస్తామని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో పాలకుర్తిలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు లేకపోవడంతో గ్రామీణ ప్రాంత విద్యార్థిని, విద్యార్థులు ఆర్థిక భారంతో దూర ప్రాంతాలకు వెళ్లి విద్య నభ్యసిస్తున్నారని, జూనియర్, కళాశాల డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. తొర్రూరు పట్టణ కేంద్రాల్లో అధునాతన వసతులతో ప్రభుత్వ ఆసుపత్రులు లేవని, మెరుగైన ప్రభుత్వ వైద్యం లేక పోవడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటు కార్పోరేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. పాలకుర్తి, తొర్రూరు పట్టణాల్లో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. పాలకుర్తి, చెన్నూర్ రిజర్వాయర్ల పూర్తి కాకపోవడంతో రైతులకు మత్స్యకారులకు శాపంగా మారాయని, రిజర్వాయర్ల పనులు పూర్తిచేసి రైతులకు ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడతామన్నారు. తొర్రూరు మండలంలో అండర్ డ్రైనేజీ నిర్మాణంతో పాటు మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటు చేస్తామని, తొర్రూరు పట్టణాన్ని అన్ని హంగులతో సుందరీకరణ చేస్తామని తెలిపారు. కొడకండ్ల మండలంలో మినీ టెక్స్టైల్స్ పార్కు ఏర్పాటుకు ప్రత్యేక దృష్టి పెడతామని, నేతా కార్మికులందరికీ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. కొడకండ్ల మండల కేంద్రంలో 100 సర్వే నంబర్‌లో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూమిని పరిరక్షిస్తామని తెలిపారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలను అర్హులైన పేదలందరికీ అందజేస్తామని తెలిపారు. పాలకుర్తి, తొర్రూరు మండల కేంద్రంలో మినీ స్టేడియానికి శ్రీకారం చుడుతామన్నారు. పాలకుర్తిని టూరిజం హబ్‌గా తీర్చి దిద్దేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తామన్నారు. ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తొర్రూరు మండలంలో ఉపాధి శిక్షణ కేంద్రాలకు శ్రీకారం చుట్టామని, పాలకుర్తిలో ఉపాధి శిక్షణ కేంద్రం కోసం పరిశీలన జరుగుతుందని తెలిపారు. పాలకుర్తి ప్రజల నమ్మకాలను వమ్ము చేయకుండా అభివృద్ధి, సంక్షేమంలో ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగుతామని తెలిపారు. ఎస్సారెస్పీ, దేవాదుల వరద కాలువ ద్వారా నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో చెరువులు, కుంటలకు సాగునీరు అందిస్తామన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో నిర్మాణాలు పూర్తయి, నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్‌ఇళ్లను అర్హులైన పేదలను గుర్తించి పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమంలో రాజీపడేదిలేదని, ప్రజల సహకారంతో 40ఏళ్ల చరిత్రనే తిరగరాశామని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పారదర్శకత పాలన అందించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.



భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ వశం కావాలి

- కాంగ్రెస్ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

భువనగిరి పార్లమెంటు స్థానాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకునేందుకు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మహిళలంతా కృషి చేయాలని కాంగ్రెస్ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సునీతరావు కోరారు.పార్లమెంట్ నియోజకవర్గ పరిధి మహిళా విభాగం సమీక్ష సమావేశం శుక్రవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిరా అధ్యక్షతన జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో సునీతారావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బనగిరి పార్లమెంటును కైవసం చేసుకోవాలన్నారు. పార్లమెంటు పరిధిలో ఉన్న జిల్లా కమిటీ మెంబర్లు, బ్లాక్ అధ్యక్షులు, మండలాధ్యక్షులు, వార్డు అధ్యక్షులు వారి వారి కమిటీ మెంబర్లతో కమిటీలు ఎంత వరకు పూర్తి చేశారు. కమిటీలను పూర్తి చేయని అధ్యక్షులు పూర్తి చేయాలని ఆమె ఈ సందర్భంగా హెచ్చరించారు. కమిటీలు మొత్తము పూర్తిచేసి కాంగ్రెస్ ఆరుగ్యారంటీలతో పాటు మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తుందన్న విషయాన్ని ప్రజలకు వివరించాలని కోరారు. ఉమెన్ మేనిఫెస్టో గురించి ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవాలని సూచించారు.త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశాలుఉన్నాయని, పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు మహిళలు కృషి చేయాలన్నారు. కార్పొరేషన్ చైర్మన్ సీట్ల భర్తీలో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని అందరి తరపున సీఎం రేవంత్ రెడ్డిని కోరుతానని, త్వరలో ఆయన కలుస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళా విభాగం నల్లగొండ జిల్లా అధ్యక్షురాలు మాధవి, సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి, భువనగిరి జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ స్టేట్ సెక్రటరీ పావని, జనరల్ సెక్రెటరీ పుష్పారెడ్డి, స్వప్న, పద్మ, సునీత, జిల్లా కమిటీ మెంబర్లు, బ్లాక్ అధ్యక్షులు, మండలాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ ఆఫీసర్ల బాధ్యత స్వీకరణ



నవతెలంగాణ-కొడకండ్ల

సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్ల పాలనకు స్వీకారం చుట్టింది. దీంతో జిల్లా కలెక్టర్ గ్రామాల వారీగా స్పెషల్ ఆఫీసర్లను కేటాయించడంతో శుక్రవారం ఆయా గ్రామాలకు కేటాయించిన స్పెషల్ ఆఫీసర్లు రవీందర్, అంజయ్య, నాగశేషాద్రి, చంద్రమోహన్, హరికృష్ణ, భవానీ, ఇందిరలు పంచాయతీ కార్యదర్శుల ద్వారా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన స్పెషల్ ఆఫీసర్లు మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు గ్రామ ప్రజలతో పాటు వివిధ పార్టీల రాజకీయ నాయకులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు సహకరించాలని కోరారు.

సమస్యల వలయంలో ప్రభుత్వ కళాశాల

- ప్రిన్సిపాల్ పై తగిన చర్యలు చేపట్టాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని శివునిపల్లిలో ప్రభుత్వ కళాశాలలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టించుకోవడం లేదని, అతనిపై తగు చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్ కోరారు. శుక్రవారం శివునిపల్లి ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన మండల కమిటీకి ముఖ్య అతిథిగా హాజరైన యాకన్న రాథోడ్ మాట్లాడుతూ కళాశాలలో సరైన వసతులు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సరైన మరుగుదొడ్లు కూడా లేకపోవడం సిగ్గుచేటన్నారు. కళాశాల ప్రిన్సిపాల్‌కు చెప్పినా పట్టించుకోవడం లేదని, ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే కళాశాల ప్రిన్సిపాల్ తీరుపట్ల విద్యార్థులతో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వంశీ, ఆర్య, రవళి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

బకాయిల వసూళ్లలో మొదటి స్థానంలో తొర్రూర్ సొసైటీ : సొసైటీ చైర్మన్ మైసిరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

మొండి బకాయిల వసూళ్లలో జనగామ, సిద్దిపేట నోడల్ పరిధిలో తొర్రూర్ సొసైటీ మొదటి స్థానంలో నిలిచిందని తొర్రూర్ సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి అన్నారు. శుక్రవారం సొసైటీ చైర్మన్ మైసి రెడ్డి మాట్లాడుతూ డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు, జనరల్ మేనేజర్ శ్రీధర్ ఆధ్వర్యంలో గురువారం జనగామలో నిర్వహించిన జనగామ, సిద్దిపేట నోడల్ పరిధిలోగల బ్రాంచీల రికవరీ సమావేశంలో తొర్రూరు సొసైటీ పరిధిలో బకాయిల రికవరీ అత్యధికంగా జరిగిందని తెలిపారు. ఎల్టీ రుణాలతో పాటు మార్టిగేజ్ రుణాలు పొందిన రుణగ్రస్తుల నుండి బకాయిలు వసూలు చేయడంలో సిబ్బంది కృషి అభినందనీయమని జిల్లా చైర్మన్, జనరల్ మేనేజర్లు అభినందించారని తెలిపారు. జనగామ, సిద్దిపేట నోడల్ పరిధిలోగల ఆరు బ్రాంచిలలో తొర్రూర్ సొసైటీ ఏ గ్రేడ్‌ను సాధించిందని తెలిపారు. తొర్రూరు సొసైటీని ఆర్థికంగా మరింత అభివృద్ధి చేస్తామని చైర్మన్ రవీందర్ రావు, జనరల్ మేనేజర్ శ్రీధర్‌లు హామీ ఇచ్చారని తెలిపారు. సి గ్రేడ్‌లో ఉన్న తొర్రూరు సొసైటీ రికవరీలతో ఏ గ్రేడ్‌కు చేరిందని, రుణమాఫీ పొందిన రైతులకు కోటి 50 లక్షలు, కొత్త రుణాలను 50లక్షలు అందించామని తెలిపారు. రుణాలు పొందిన రైతులు సకాలంలో చెల్లించి తొర్రూరు సొసైటీని ఉమ్మడి వరంగల్ జిల్లాకే ఆదర్శవంతమైన సొసైటీగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు. ఏ గ్రేడ్ సాధించిన తొర్రూరు సొసైటీకి జిల్లా చైర్మన్ రవీందర్ రావు అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీవో కురుమ నాయక్, ఏజీఎం రాజశేఖర్, పాలకుర్తి బ్రాంచి మేనేజర్ హరీశ్, తొర్రూరు పాలకుర్తి సొసైటీ సీఈవోలు మాసంపల్లి సుధీర్, సత్యనారాయణ రెడ్డి, పాలకుర్తి సొసైటీ వైస్ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, సొసైటీల డైరెక్టర్లు, బ్యాంకు మేనేజర్లు, సీఈవోలు, సిబ్బంది రాజేందర్ పాల్గొన్నారు.



సర్పంచ్‌లకు ఘన సన్మానం



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సర్పంచ్లను, ఉపసర్పంచ్‌లను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఎన్నో కార్యక్రమాలు సర్పంచులు చేశారని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో స్థానిక సంస్థలన్నీటిని పార్టీ కైవసం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజలకు అదే విధంగా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగాల నర్సిరెడ్డి, సర్వల నరసింగ రాజు, యూత్ అధ్యక్షులు శివరాజ్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు బడికె ఇందిరా కృష్ణస్వామి, కౌన్సిలర్ వంగాల కళ్యాణి, ఎంపీటీసీ మెరుగు బాలరాజ్ గౌడ్, మాజీ ఎంపిటిసి దూడల సిద్ధయ్య గౌడ్, మహేందర్, తుపాకుల రాములు, నాయకులు కట్టకృష్ణ, ప్రకాష్, గాజుల రాజు పాల్గొన్నారు. సిద్ధంకి సర్పంచ్ సుంకరి నిర్మల శ్రీనివాస్ రెడ్డి, పెదపాడు సర్పంచ్ గుండా శ్రీలత శ్రీధర్ రెడ్డి, వడ్లకొండ ఉప సర్పంచ్ అనిల్ సిద్ధంకి ఉపసర్పంచ్ సుంకరు ఉపేందర్ రెడ్డి, చౌడారం ఉపసర్పంచ్ నాగయ్య, గానుగపాడు ఉపసర్పంచ్ రవీందర్‌లను సన్మానించారు.

సహకరించిన అందరికీ ధన్యవాదాలు

- సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షులు



నవతెలంగాణ-తరిగొప్పుల

గడచిన ఐదుసంవత్సరాల్లో పరిపాలనలో సహాయ సహకారాలు అందించిన గ్రామ మండల నాయకులకు మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు అభినందనలు తెలిపారు. శుక్రవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో భాగస్వాములైన ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, కోఆప్షన్ మెంబర్ ఏరువ ఇన్నమ్మ, ఎంపీటీసీ మంగ సర్పంచులు, మండలనాయకులు, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి సహకారం, జిల్లా,మండల అధికారుల తోడ్పాటు మరువలేనిదని, లక్షల్లో నా సొంత నిధులు వినియోగించడం జరిగిందని, రాబోయే రోజులలో ఇప్పుడు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే సహకారంతో మిగిలి ఉన్న గ్రామాభివృద్ధి కొరకు మావంతు సహకారం ఉంటుందని తెలిపారు. చట్ట పరిధిలో పనులు చేస్తున్న క్రమంలో ఎవరికైనా మనసు నొప్పించి ఉంటే క్షమించాలన్నారు.

గ్రామాభివృద్ధిలో సర్పంచుల కృషి అమోఘం

- ఎంపీపీ రడపాక సుదర్శన్

నవతెలంగాణ-జఫర్‌గడ్

ఐదేళ్ల పదవీ కాలంలో గ్రామాల అభివృద్ధికి సర్పంచులు చేసిన కృషి మరువలేనిదని ఎంపీపీ రడపాక సుదర్శన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రకటన విడుదల చేస్తూ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామాల్లో అనేక పథకాలు అమలు పరిచి దేశంలో ఏ రాష్ట్రానికి రానన్ని అవార్డులు తెలంగాణకు రావడం గత ప్రభుత్వ పనితీరుకు, సర్పంచులు చేసిన కృషి అని ఆయన అన్నారు. గ్రామాల్లో పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులో, నర్సరీలు ఇలా ఎన్నో రకాల అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. నిస్వార్థంతో సేవలందించిన ప్రజాప్రతినిధులుగా సర్పంచులు చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోతారని తెలిపారు. సర్పంచ్‌లు గ్రామాల అభివృద్ధికి కృషి చేయడం, అనేక అవార్డులు దేశ స్థాయిలో రావడం సంతోషంగా ఉందన్నారు.



కెపాసిటర్లు అందజేసిన చల్లా శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట

రైతులకు కెపాసిటర్లు ఉచితంగా అందించడం అభినందనీయమని సామాజికవేత్త చల్ల శ్రీనివాసరెడ్డిని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి అభినందించారు. శుక్రవారం మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఓపెన్ జిమ్ము, సీసీ కెమెరాల ఓపెనింగ్ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కెపాసిటర్ల పంపిణీని ప్రారంభించారు. గతంలో 15 లక్షల విలువగల కెపాసిటర్‌లు, ప్రస్తుతం 15లక్షల విలువగల కెపాసిటర్లు రైతులకు ఉచితంగా 30 లక్షల విలువగల కెపాసిటర్లు చల్లా శ్రీనివాసరెడ్డి అందించారు. నాగిరెడ్డిపల్లి 350, పడమటి కేశవపూర్ 530, లింగంపల్లి 350, మున్నాన్పల్లి 300, సాల్వాపూర్ 300, చిన్నరామచర్ల 100, కేసిరెడ్డిపల్లి 200, కొడవటూర్ 400, కట్కూర్ 400, (2930 కెపాసిటర్లను) గ్రామాలకు రైతులకు విద్యుత్ అధికారుల చేత అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కపాసిటర్ల బిగించడం వల్ల మోటార్లు కాలిపోకుండ చాలా కాలం పని చేస్తాయని, మంచి ఓల్టేజి వస్తుందని, మోటర్లు తక్కువ కరెంటు తీసుకుంటుందని తలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతుబంధు జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, జెడ్పీ చైర్మన్ భాగ్యలక్ష్మి, ఎంపీపీ నాగజ్యోతి కృష్ణంరాజు, మాజీ సర్పంచులు భవాని శశిధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం మండలాధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బోడిగం చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఓపెన్ జిమ్, సీసీ కెమెరాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ భవాని శశిధర్ రెడ్డి, నాయకులు ఇర్రి రమణారెడ్డి, బోడిగం చంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జీపీ స్పెషల్ ఆఫీసర్‌కు సన్మానం



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని పోచన్నపేట గ్రామ మేజర్ పంచాయితీకి స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ విశాలాక్షికి గ్రామ ఎంపీటీసీ మామిడి అరుణ ఐలయ్య గ్రామస్తులు ఆహ్వానించి శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విశాలాక్షి పంచాయతీ కార్యదర్శి కలసి గ్రామాభివృద్ధి కమిటీ నాయకులతో గ్రామంలోని సమస్యలపై చర్చించారు. గ్రామాభివృద్ధికి నాయకులు ప్రజలు పంచాయతీ కార్యదర్శి సిబ్బంది భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, మామిడి అరుణ ఐలయ్య, మాజీ ఉపసర్పంచ్ గద్ద అరుణ, పంచాయతీ బిల్ కలెక్టర్ యొసఫ్, ఆశా వర్కర్ పద్మ మాజీ వార్డు సభ్యులు, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నర్సరీని సందర్శించిన అదనపు కలెక్టర్



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని ఆలింపూర్ గ్రామంలో చేపట్టిన నర్సరీ పనులను అదనపు కలెక్టర్ పర్మార్ పింకేష్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన నర్సరీలో పనులు పరిశీలించి పలు సూచనలు చేశారు. అలాగే గ్రామపంచాయతీలో రికార్డులను పరిశీలించి పనులను ఎప్పుడెప్పుడు వసూలు చేస్తూ గ్రామ అభివృద్ధికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. వీరి వెంట ఎంపీడీవో గ్రామ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి రేవతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
శనివారం | ఫిబ్రవరి 03, 2024 | www.navatelangana.com

ఫెర్టిలైజర్ షాప్‌లో ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని బిస్మిల్లా ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్, అలాగే మదీనా ట్రేడర్స్ షాపులలో శుక్రవారం మండల వ్యవసాయ శాఖ అధికారి బానోతు రాంజీ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ తనిఖీలో భాగంగా స్టాక్ రిజిస్టర్లు, ఇన్వాయిస్, డెలివరీ చాలానాలు, క్యాష్ బిల్స్, స్టాక్ బోర్డ్స్, ధరల పట్టికలు పరిశీలించారు. నకిలీ పురుగు మందులు ఏమైనా అమ్ముతున్నారా..? ఏమైనా అనుమతులు లేని పురుగు మందులు గాని, లేబుల్స్ లేని గాని, నాణ్యత లేని పురుగు మందులు గాని అమ్ముతున్నారా..? అని పరిశీలించారు. గుంటూరు నుండి బయో మందులు షాపుల్లో పెట్టుకుని అమ్ముకోకూడదని హెచ్చరించారు. స్టాక్ బోర్డ్, ధరల పట్టిక, స్టాక్ రిజిస్టర్ ఆపరేషన్ లేనందున ఆగ్రహం వ్యక్తం చేసి ఆ షాపు యజమాన్యాన్ని హెచ్చరించారు. పురుగు మందుల షాప్ యజమానులు, డీలర్లు అందరూ నకిలీ పురుగు మందులు గాని, పరిమిషన్ లేని పురుగు మందులు గాని అమ్మినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పరీక్ష సమయంలో ఆత్మవిశ్వాసం ముఖ్యం : డీఈవో



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలను శుక్రవారం డీఈవో పి.రామారావు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వార్షిక పరీక్ష సమయంలో, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఉండడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతిక్షణం ముఖ్యమైనదని, సమయాన్ని సద్వినియోగం చేసుకుని, చదవాలని పేర్కొన్నారు.తల్లిదండ్రుల గొప్పదనాన్ని, వివరిస్తూ వారి ఆశయాలను నెరవేర్చి మీరు జీవితంలో ఎదగాలని హితువు పలికారు. దీంతో పాటుగా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, పరీక్షల్లో భయపడకుండా రాయాలని,విద్యార్థులను తక్కువ గ్రేడ్ వచ్చినవారు, తమ గ్రేడును మెరుగుపరుచుకోవాలని పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. విజయ. సుశీల, సదయ్య, ఆర్.రవీందర్, కోటేశ్వర్లు, ఆర్.ఏకాంబరం, ఏ.సంపత్ రెడ్డి, ఎం.కృష్ణమోహన్, ఎండి.మహబూబ్ అలీ, బి.దూరేష్ పీఈటి కొప్పుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకటనలు కాదు... నోటిఫికేషన్‌లు ఇవ్వాలి...

- విద్యార్థి నిరుద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్ పంతం విజయేందర్



నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగులకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని విద్యార్థి నిరుద్యోగ జేఏసీ మహబూబాబాద్ జిల్లాచైర్మన్ పంతం విజయేందర్, ప్రధాన కార్యదర్శి వెలిశాల శ్యామ్ అన్నారు. బుధవారం స్థానిక ఎస్సిహాస్టల్లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా ఉద్యోగాలు లేక నిరుద్యోగులు అవస్థలు పడ్డారన్నారు. అనేక మందికి వయోపరిమితి అయిపోయిందని, అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని 2లక్షల ఉద్యోగాల నోటిఫికేషన్‌లు ఇవ్వాలని కోరారు. అదే విధంగా మెగా డీఎస్సీకి త్వరగా నోటిఫికేషన్ విడుదల చేసి,2లక్షల ఉద్యోగాలు ఇస్తాం అంటూ రోజుకో మంత్రి పత్రికలలో ప్రకటనలు ఇవ్వడం కాదన్నారు. అన్న మాటని, ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు.గతంలో జరిగిన విధంగా పేపర్ లీకేజీలు జరగకుండా, ఉద్యోగుల ఎంపిక విషయంలో అలసత్వం జరగకుండా కట్టుదిట్టంగా ఉద్యోగాలు కల్పించాలని, నిరుద్యోగ భృతి కూడా కల్పించుటకు కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉపేందర్, వెంకట్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పుస్తక సమీక్ష పోటీలు

- ప్రతిభ కనబరిచిన మోడల్ స్కూల్ విద్యార్థినిలు



నవతెలంగాణ-మరిపెడ

జాతీయ స్థాయిలో పాఠశాల విద్యార్థుల కోసం పురిమళ్ళ ఫౌండేషన్-ఖమ్మం వారి ఆధ్వర్యంలో నిర్వహించే పోటీల్లో నందిగామ స్వరూప 5వ స్థానంలో ఎంపికయ్యారని పోటీ నిర్వాహకులు ప్రకటించారు. ఈ పుస్తక సమీక్ష పోటీలో 200 మంది పాల్గొనగా, ఉత్తమంగా రాసిన సమీక్షల నుంచి 34 మందిని న్యాయనిర్ణేతలు ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. విద్యార్థులలోని రాయాలనే తపనే వారిని భవిష్యత్తులో ఉత్తమ సమీక్షకులుగా, రచయిత్రులుగా, కవయిత్రులుగా తీర్చి దిద్దుతుందంటూ గెలుపొందిన విద్యార్థినిలను అలాగే వారికి సూచనలు, సలహాలిస్తూ సమీక్షలు రాసేలా ప్రేరేపించి, ప్రోత్సహించిన తెలుగు ఉపాధ్యాయులు నాగమోహన్, యెలిశాలను పాఠశాల ప్రిన్సిపాల్ ఎలియట్ ప్రేమ్ అభినందించారు.

కాంగ్రెస్ నుంచి ప్రవీణ్ నాయక్ బహిష్కరణ

నవతెలంగాణ-బయ్యారం

కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శిగా పని చేస్తున్న మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన భూక్య ప్రవీణ్ నాయక్‌ను కాంగ్రెస్ నుంచి బహిష్కరిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ప్రకటించినట్లు మండలాధ్యక్షుడు కంబాల ముసలయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 11న మండల కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరుగుతున్న క్రమంలో జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్, మరికొంత మంది మండలాధ్యక్షుల పైకి దూసుకు వచ్చి పచ్చి బూతులు తిడుతూ బల్లా ఎత్తి చంపుతామని భయభ్రాంతులకు గురిచేసిన విషయం పై జిల్లా పార్టీ మండల కాంగ్రెస్ పార్టీని వివరణ కోరగా పూర్తి సమాచారం ఇవ్వడం జరిగిందని, ఇట్టి విషయం పై పూర్తి వివరాలను జిల్లా పార్టీ తెలుసుకొని భూక్యా ప్రవీణ్ అనే వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించడం జరిగిందని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి బహిష్కరణ పత్రాన్ని పంపించడం జరిగిందని, నేటి నుండి కాంగ్రెస్ పార్టీకి అతనికి ఎలాంటి సంబంధం లేదని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గమనించగలరని ఆయన ప్రకటన విడుదల చేశారు.

మాజీ ఎంపీటీసీ గోపాల్ కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని సింగారం గ్రామ పంచాయతీ మాజీ సింగారం ఎంపిటిసి గంగావత్ గోపాల్ నాయక్ తల్లి గంగావత్ మాలి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి సందర్శించి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు వెల్పుల శ్రీను, చాగర్లమూడి భాస్కర్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, మండల నాయకులు రావూరి రామచంద్రయ్య, ఏనుగుల రాకేష్, సంపత్, పెద్దినేని వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, నాయకులు వెంకటయ్య, రాంబాబు, వెంకన్న, రవి, సుబ్బయ్య, చుక్కయ్య, కుమార్, గట్టు శ్రీను, సతీష్, చల్లా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 11,12న ఖమ్మంలో జరిగేరాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభల పోస్టర్‌ను కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ స్టేషన్ హై స్కూల్‌లో శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం మండల శాఖ అధ్యక్షులు సిహెచ్ వెంకట్రామనర్సయ్య మాట్లాడుతూ అంతరాలు లేని విద్య, ప్రజల హక్కు-ప్రజల బాధ్యత అజెండాతో జరిగే ఈ మహాసభలకు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని, రెండు రోజులు వివిధ విద్యా సదస్సులు జరుగుతున్నందున ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ తండా సదానందం, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.రాజు, మండల బాధ్యులు ఎన్.నర్సింహారాజు, ఎమ్.సదయ్య, ఏ.సురేష్, వి.నర్సయ్య, జి.మోహన కృష్ణ, నర్సింహ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో వైద్య బృందం పర్యటన



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా వైద్యుల బృందం ప్రభుత్వ కళాశాలలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో వారు విద్యార్థుల యొక్క ఆరోగ్య స్థితిని తెలుసుకోని, విద్యార్థులకి రక్త పరీక్షలు చేశారు. హిమోగ్లోబిన్ పర్సంటేజ్‌ని బట్టి తక్కువగా ఉన్న విద్యార్థులకి కొన్ని రకాల ఐరన్ టాబ్లెట్స్‌ని అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కోటేష్, డాక్టర్ రాజు, అబ్దుల్లా, రాణి, ఎన్ఎస్ఎస్ పిఒ సంతోష్, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పగిడిద్దరాజు ఆలయాన్ని సందర్శించిన : సీఐ ఫణిదర్

నవతెలంగాణ-గంగారం

మండలంలోని మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా పొనుగొండ్ల గ్రామంలో ఉన్న పగిడిద్దరాజు ఆలయంను శుక్రవారం గూడూరు సిఐ పనిధర్, కొత్తగూడ గంగారం ఎస్సైలు నగేష్, దిలీప్, గంగారం ఎంపీడీవో అపర్ణ, ఎమ్మార్వో రాము సందర్శించారు. ఈ సందర్భంగా జాతర ఏర్పాట్లు, భక్తుల భద్రతకు సంబంధించిన అంశాల గురించి పర్యవేక్షించారు. అనంతరం సిఐ ఫనిధర్ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తుల భద్రతకు సంబంధించి స్థానిక ఎస్సై దిలీప్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని, అందులో భాగంగా టెంపుల్ ఆవరణలో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని, లా అండ్ ఆర్డర్‌కు సంబంధించిన అంశాలు ఏమైనా ఉంటే పోలీస్ వారి దృష్టికి తీసుకురావాల్సిందిగా సిఐ ఆలయ కమిటీకి సూచించారు.



ఫిబ్రవరి 16 బంద్‌ను జయప్రదం చేయండి



- కార్మిక సంఘాల ఐక్యవేదిక సదస్సు పిలుపు

నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్రంలో వున్న బిజెపి అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, వ్యవసాయ కార్మికులు యిచ్చిన గ్రామీణ భారత్ బంద్ మద్దతుగా మహబూబాబాద్ జిల్లా స్థాయి కార్మిక సంఘాల ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ, బీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ఐక్య సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్ధన్, సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు, ఐఎఫ్టియూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సీతారామయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రేశపల్లి నవీన్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు కొత్తపల్లి రవి, బీఆర్‌టీయూ నాయకులు మంగళంపల్లి రాజ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. శుక్రవారం స్థానిక వీర భవనంలో కార్మిక సంఘాల నాయకులు ఆకుల రాజు, ఎస్కే మదర్, హెచ్.లింగ్యా, పర్వత కోటేష్, సారిక శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వరంగ సంస్థలు పూర్తిగా ప్రైవేట్ పరం చేశారని, కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్‌లు తీసుకురావడం జరిగింది. దీనివల్ల కార్మికులు కట్టుబానిసల్లాగా మార్చబడుతున్నారని వారు పేర్కొన్నారు. ఉపాధిహామీ పథకం నిధులు తగ్గించి ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు జరుగుతున్నాయని, రైతు నల్ల చట్టాలను తీసుకొచ్చి రైతులను కూలీలుగా మార్చే చర్యలకు పూనుకుంటుందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అనేక ఆందోళనలు జరుగుతున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం కనీసం స్పందించకుండా దాడికి పూనుకుంటుందని, అక్రమ కేసులు బనాయించి బెదిరింపులకు పాల్పడుతుందని, త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించటం లక్ష్యంగా లౌకిక శక్తులు, ప్రజాస్వామికవాదులు ఐక్యంగా కార్మిక, ప్రజా పోరాటాలకు వెన్నుదన్నుగా నిలవాలని, దానిలో భాగంగా జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు శివారపు శ్రీధర్, కుంట ఉపేందర్, కుమ్మరికుంట్ల నాగన్న పాల్గొన్నారు.



గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలి

- ఐసీడీఎస్ సూపర్వైజర్ శ్రీలత

నవతెలంగాణ-మరిపెడ

గర్భిణీలు, బాలింతలు ఆకుకూర, కోడిగుడ్లు, పోషక ఆహారం తీసుకోవాలని ఐసిడిఎస్ ఎల్లంపేట సూపర్వైజర్ ఎం.శ్రీలత అన్నారు. శుక్రవారం స్టేజి తండా గ్రామంలో పోషక మాసం నిర్వహించారు. పిల్లలకు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పప్పు, గుడ్లు, పాలు, పండ్లు పంపిణీ చేశారు. అంగన్వాడి సెంటర్లను ఉపయోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కుమ్మరికుంట్ల జ్యోతి, మహిళలు మమత, మధుశ్రీ, మంజుల, వీరమ్మ, తదితరులు పాల్గొన్నారు.



పార్లమెంట్ టికెట్‌కు దరఖాస్తు చేసుకున్న ఎట్టి వెంకన్న

నవతెలంగాణ-గూడూరు

మహబూబాబాద్ పార్లమెంట్ నుండి కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న ఎట్టి వెంకన్న హైదరాబాద్ గాంధీభవన్‌లో టికెట్ కొరకు దరఖాస్తు చేసుకున్నారు. మండలంలోని మర్రిమిట్ట గ్రామానికి చెందిన ఆదివాసి ఎట్టి వెంకన్న మహబూబాబాద్ పార్లమెంటులో 15 సంవత్సరాలుగా ఇతర సామాజిక వర్గానికి పార్లమెంట్ టికెట్ ఇస్తున్నారని, ఈసారిపార్టీ పరిశీలన చేసి ఆదివాసి సామాజిక వర్గం అయిన నాకు టికెట్ ఇవ్వాలని కోరారు. టికెట్ ఇచ్చినట్లయితే భారీ మెజార్టీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా నాయకులు రమేష్, ఇల్లందు నాయకులు చీమల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



బెల్ట్ షాపులు రద్దు చేయాలి : టీపీటీఎఫ్

నవతెలంగాణ-నెల్లికుదురు

రాష్ట్రంలో విచ్చలవిడిగా నడుస్తున్న బెల్ట్ షాపులను మూసివేసి, గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహదపడాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెల్లికుదురు మండల టీపీటీఫ్ మండలాధ్యక్షులు జి. బాలు అధ్యక్షతన రత్తిరాంతండాలో నిర్వహించిన మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా శ్రీశైలంహాజరై శుక్రవారం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపులలో నిత్యం మద్యం అందుబాటులో ఉండడం వల్ల ప్రజల్లో లేని ఆలోచనను కల్గిస్తున్నారన్నారు. ఊరికొక బడి లేకపోయినా బెల్ట్ షాపులు మాత్రం వీధికొకటి ఉన్నాయన్నారు. తెలంగాణ పునర్నిర్మాణం కోసం, చైతన్యవంతమైన భవిష్యత్తు సమాజం కోసం మద్యం నియంత్రణ చేయాలని,బెల్ట్‌షాపులను పూర్తిగా రద్దు చేయాలని కోరారు. ఈ విషయమై ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, వచ్చే విద్యాసంవత్సరం మొదలయ్యే నాటికే ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సైదుల్ పాషా, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కె.భిక్షపతి, మండల ప్రధాన కార్యదర్శి సంగ శ్రీనివాస్, కమిటీ సభ్యులు కె.పద్మావతి, ఉదయ్, రవి, రాజు, గోవర్ధన్,ప్రవీణ్ కుమార్, సమ్మె రాజు, రవి, గోవర్ధన్, సత్యనారాయణ, కే.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలి

- పీఆర్టీయూ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-పెద్దవంగర

త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం మండలంలోని పట్టభద్రులు ఈనెల 6 వరకు దరఖాస్తు చేసుకోవాలని పీఆర్టీయూ మండలాధ్యక్షుడు గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని అవుతాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు ఓటు నమోదుపై అవగాహన కల్పించారు.మండలంలోని అన్ని జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో దరఖాస్తు ఫారాలు అందు బాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి రమేశ్ కుమార్, స్థానిక ఇంఛార్జి ప్రధానోపాధ్యాయుడు క్షీరసాగర రవికుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : నల్గొండ-వరంగల్-ఖమ్మం పట్టబద్రుల ఎన్నికల సమీపిస్తున్న సందర్భంగా గ్రాడ్యుయేట్స్ అందరూ ఓటును ఈనెల ఆరవ తేదీ లోపు నమోదు చేసుకోవాలని, ఇంతకముందు ఓటు హక్కు వినియోగించుకున్న వారు సైతం తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్ గ్రాడ్యుయేట్‌లను కోరారు.

కాంగ్రెస్ యువ నాయకుడు మృతి

- నివాళులర్పించిన జిల్లా అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి



నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల కేంద్రానికి చెందిన జను రాజు (28) కాంగ్రెస్ యువ నాయకులు హైబీపీతో బ్రెయిన్ డెడ్ కావడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రాజు గూడూరు మండలంలో కాంగ్రెస్‌లో చురుకైన కార్యకర్తగా పనిచేసేవాడు. యువ కాంగ్రెస్ నాయకులు మృతి చెందడంతో కాంగ్రెస్ కార్యకర్తల్లో, స్నేహితులు బంధువులలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, మండలాఅధ్యక్షులు చిట్టి వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు యాకుబ్ పాషా, వేం శ్రీనివాస్ రెడ్డి, అరె వీరస్వామి చంటి స్వామి, ఐలబోయిన సమ్మక్క పలువురు సీనియర్ నాయకులు సంఘీభావం తెలిపారు.

గబ్బిలాలమడుగు జాతర సందర్శించిన తహసీల్దార్



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని ఏపూరు, బోల్లపెల్లి గ్రామాల మధ్య పాకాల వాగు సమీపంలో నిర్వహించే గబ్బిలాల మడుగు సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంతాన్ని గూడూరు తాసిల్దార్ ఎం.అశోక్ కుమార్ శుక్రవారం సందర్శించారు. జాతర ఏర్పాట్లను వనదేవత గద్దెలను, ఏపూరు నుండి జాతర వద్దకు వచ్చే రోడ్డు మార్గాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ అధ్యక్షులు అర్రేం వీరస్వామి, పూజారి కమిటీ అధ్యక్షులు కొట్టెం కృష్ణ, ప్రధాన కార్యదర్శి అర్రేం భూపాల్, కోశాధికారి పూనెం వీరస్వామి, పర్శక వీరస్వామి, భద్రయ్య, చంద్రయ్య నాగయ్య చంద్రు వీరస్వామి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏ కారుణ్య నియామకాలు చేపట్టాలి



నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వీఆర్ఏ కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరుతూ వీఆర్ఏలు తహశీల్దార్ వీరంగటి మహేందర్‌కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ వీఆర్ఏ సంఘం నాయకులు నీరటి యాకయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కారుణ్య నియామకాలతో పాటుగా 61 సంవత్సరాల వయస్సు నిండిన వీఆర్ఏ వారసులకు అర్హత ఆధారంగా నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు చెరుకు వెంకటయ్య, యాకూబ్ పాషా, వెంకటనారాయణ, అంజయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ ఆఫీసర్‌కు సన్మానం



నవతెలంగాణ-నెల్లికుదురు

బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామ ప్రత్యేక అధికారిగా తహసీల్దార్ కోడి చింతల రాజు బాధ్యత తీసుకున్న సందర్భంగా శుక్రవారం శాలువతో ఘనంగా సత్కరించినట్లు ఆ గ్రామ ఎంపీటీసీ నెల్లికుదురు మండల వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్ తెలిపారు. కార్యదర్శి కే.అశ్వినితో కలిసి ఆ గ్రామ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాభివృద్ధికి అందరు సహకరించాలని కోరారు.



ఉత్తమ ప్రతిభ కనపరిచిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వ వాహనాల నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్లకు ప్రశంసాపత్రాలు అందజేసినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి బాటిల్ తెలిపారు. శుక్రవారం ఎస్పీ ఆఫీసులో ప్రశంసా పత్రాలు అందజేసి ఎస్పీ మాట్లాడారు. జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్‌లకు కేటాయించిన ప్రభుత్వ వాహనాలు ప్రతియేటా మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం నుండి ఏఆర్ డీఎస్పీ విజయ ప్రతాప్, ఎస్.బి సీఐ బాలాజీ వరప్రసాద్, పోలీస్ స్టేషన్‌లో వాహనాలు ఇన్స్పెక్షన్ చేసి రిపోర్ట్ తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈసంవత్సరం కూడా తమకు కేటాయించాబడిన వాహనాలుసక్రమంగా మైంటైన్ చేస్తూ వెహికల్ కండిషన్‌లో ఉండేలా చూసుకుని విధులు నిర్వహిస్తున్న వారికి ప్రశంసాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, సోములు పాల్గొన్నారు.

వెట్టి చాకిరీ చేయిస్తున్న యాజమాన్యం పై కేసులు

నవతెలంగాణ-మహబూబాబాద్

అపరేషన్ స్మైల్‌లో భాగంగా ఈ సంవత్సరం అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య నేతృత్వంలో 58 మంది బాల కార్మికులకు విముక్తి కల్పించడం జరిగిందని ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ తెలిపారు. ఇందులో 12 మంది అమ్మాయిలు ఉండగా 46 మంది బాలురు ఉన్నారు. పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచి పిల్లలకు,వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. బాలలను కార్మికులుగా పెట్టుకున్న యజమానులపై మొత్తం 38 మంది పై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.ఉత్తమ ప్రతిభ కనపరచిన ఆర్.ఎస్.ఐ సునందా (మహబూబాబాద్ టీం) ఎస్.ఐ మౌలానా (తొర్రూర్ టీం) వారికీ ప్రశాంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు కనబడితే వెంటనే డయల్ 100కిగాని, 1098 చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్‌కు గాని ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలియజేశారు.



పదవులు లేకున్నా ప్రజలతో కలసి ఉండాలి

- మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

నవతెలంగాణ-మరిపెడ

సర్పంచులందరూ మాజీ సర్పంచులుగా అయినంత మాత్రాన అధైర్య పడవద్దని పదవులు ఉన్నా లేకపోయినా ప్రజలతో కలిసి పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక నవీన్ గెస్ట్ హౌస్‌లో ఐదు సంవత్సరాలు సర్పంచుల పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా సన్మానించి సత్కరించారు. వారికి జ్ఞాపకార్థంగా మెమోటోలను అందజేశారు. అనంతరం వారిని ఉద్దేశించి రెడ్యా నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ పల్లెలన్నీ ప్రగతి పథంలో ప్రయాణించాయన్నారు. కేంద్రప్రభుత్వం తీసుకున్న కుట్రలతో గత మూడు సంవత్సరాల నుండి గ్రామ పంచాయతీలకు రావలసిన బకాయిలను విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి గ్రామపంచాయతీలకు రావాల్సిన బిల్లులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, ఎంపీపీ గూగులోత్ అరుణ రాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారద రవీందర్, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్ లు బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ప్రత్యేక అధికారులు



నవతెలంగాణ-చిన్నగూడూరు

గ్రామపంచాయతీలో ప్రత్యేక పాలనలో భాగంగా మండల వ్యాప్తంగా ప్రత్యేక అధికారులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు ప్రత్యేక అధికారులకు ఆహ్వానం పలుకుతూ పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ప్రత్యేక అధికారులు మాజీ సర్పంచులకు చిన్న సత్కారం చేసి సన్మానించారు. ప్రత్యేక అధికారులుగా గుండంరాజుపల్లి, పగిడిపల్లి ఎమ్మార్వో మహబూబ్ అలీ, విస్సంపల్లి, తుమ్మలచెరువుకు ఎంపీడీవో శ్యాంసుందర్, చిన్నగూడూరు, ఉగ్గంపల్లి ఎంపీఓ యాకయ్య, మన్నెగూడెం, మంగోళీగూడెం డిప్యూటీ తహసిల్దార్ శ్రీనాథ్, జయ్యారం పీజీహెచ్ఎం ఉషశ్రీ, మేఘ్యతండాకు పీజీహెచ్ఎం రవికుమార్ బాధ్యతలు స్వీకరించారు.

నీటి కొరత లేకుండా చూడాలి : ఎంపీడీవో



నవతెలంగాణ-పెద్దవంగర

రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో నీటి కొరత లేకుండా చూడాలని ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, తహశీల్దార్ వీరంగటి మహేందర్ అన్నారు. శుక్రవారం పంచాయతీ ప్రత్యేక అధికారులతో వారు ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు.పెండింగ్లో ఉన్న మల్టీపర్పస్ వర్కర్స్ వేతనాలు చెల్లింపు కోసం అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సత్యనారాయణ, పీఆర్ ఏఈ దయాకర్, మిషన్ భగీరథ ఏఈ యాకుబ్ పాషా, ఇరిగేషన్ ఏఈఈ స్వాతి, లక్ష్మి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, విజయకుమార్, కళాధర్, శేషవల్లి తదితరులు పాల్గొన్నారు.

అటవీ ప్రాంతంలో బాంబు స్క్వాడ్ తనిఖీలు

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా పరిధిలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన కొత్తగూడ, గంగారం మండల పోలీస్ స్టేషన్ పరిధి ప్రాంతాలలో సంఘవిద్రోహ చర్యలకు తావులేకుండా ముందస్తు చర్యల్లో భాగంగా తనిఖీలు నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ తెలిపారు.జిల్లాలోని అడవి ప్రాంతంలో ఓపెనింగ్ ప్రాంతాల్లో వాగులు వంకలు కల్వర్టులలో చెక్ డామిరలో అనుమానిత ప్రదేశాలలో ముమ్మరంగా బాంబు స్క్వాడ్ బృందాలు తనిఖీలు నిర్వహించిందని ఎస్పీ తెలిపారు.



చెల్పూర్ శివాలయం ధర్మకర్తల మండలి సభ్యుల ఎన్నిక

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని సాంబమూర్తి దేవాలయం (శివాలయం) నూతన ధర్మకర్తల మండలి సభ్యులను నియమిస్తూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు ఎంపిక చేశారు. అధ్యక్షులుగా గ్రామానికి చెందిన రామదాసు ప్రభాకర్, సభ్యులుగా జెట్టి కనకరాజు,పొగాకు గోపి, రాసమడుగు శాంత, పొనగంటి మొగిలి లను ఎంపిక చేశారు నూతనంగా శివాలయం ధర్మకర్తల మండలికి ఎంపికైన చైర్మన్, సభ్యులను ఎంపీపీ కావటి రజిత రవీందర్ ఎంపీటీసీ పొన్నగంటి సుధర్మ మలహల్ రావు సొసైటీ చైర్మన్ గండ్ర సత్యనారాయణరెడ్డి మాజీ సర్పంచ్ కొత్త వెంకన్న మాజీ ఎంపీటీసీ బైరగోని తిరుపతిగౌడ్, శ్రీ శ్రీనివాస వర్తక సంఘం అధ్యక్షుడు వీరవేణి శ్రీనివాస్ యాదవ్, నాయకులు సూరినేని తిరుమల్ రావు, సంపత్‌రావు అభినందించారు.

ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ పరామర్శ

నవతెలంగాణ-మహాదేవపూర్



భూపాలపల్లి పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ యూత్ అర్బన్ అధ్యక్షులు బుర్ర రాజు గౌడ్ తండ్రి బుర్ర కొమురయ్య ఇటీవల మృతిచెందాడు. శుక్రవారం బాధిత కుటుంబాన్ని మహాదేవపూర్ మండలానికి చెందిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి పరామర్శించారు. అంతకుముందు కొమురయ్య చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఫౌండేషన్ జాయింట్ సెక్రెటరీ కొత్తపెల్లి రాజు, బల్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ ఆఫీసర్లు సమర్థవంతంగా విధులు నిర్వహించాలి

- గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక దృష్టిసారించాలి
- జయశంకర్-భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



గ్రామ పంచాయతీలలో నూతనంగా నియమితులైన స్పెషల్ ఆఫీసర్లు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయం నుండి శుక్రవారం అన్ని మండలాల స్పెషల్ ఆఫీసర్లతో, ఎంపీడీవోలు, తాసిల్దార్లు, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ..గ్రామ పంచాయతీలలో సర్పంచుల పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి గ్రామ పంచాయతీకి స్పెషల్ ఆఫీసర్లను నియమించారన్నారు. భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా 241 గ్రామపంచాయతీలలో స్పెషల్ ఆఫీసర్లు చేయాల్సిన పనులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. స్పెషల్ ఆఫీసర్ల విధి విధానాలను తెలిపే ప్రత్యేక పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను ప్రతి స్పెషల్ ఆఫీసర్‌కు ప్రభుత్వం ద్వారా పంపించినట్టు చెప్పారు. దానికి అనుగుణంగా గ్రామ పంచాయతీ రికార్డులు, బడ్జెట్ శానిటేషన్, జాబ్ కార్డులు, పెన్షనర్స్, మిషన్ భగీరథ, నరేగా లాంటి అనేక అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ సెక్రెటరీ, ఎంపీఓ, ఎంపీడీవో, మండల ప్రత్యేక అధికారులతో సమన్వయంతో ప్రతి 15 రోజులుకుగానీ, నెల రోజులకోసారి గ్రామసభలు నిర్వహించి మార్చి వరకు పూర్తి స్థాయిలో ఇంటి పన్నులు వసూలు చేయాలన్నారు. కొన్ని గ్రామాలలో ప్రత్యేకంగా నిర్వహించే జాతరలకు, వారాంతపు సంతలకు పెండింగ్ ఉంటే టెండర్లు నిర్వహించి జీపీలకు ఆదాయాన్ని చేకూర్చాలన్నారు. గత సర్పంచుల పదవీకాలంలో ఉపయోగించిన క్యాష్ బుక్ ,చెక్ బుక్ ,ఎంబీ రికార్డులను పంచాయతీ సెక్రటరీలు జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. రానున్న వేసవి దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నీటి సరఫరా చేయాలన్నారు. వాటర్ ట్యాంకులు, బోర్ వెల్స్, నల్లా కనెక్షన్లు, మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందించాలని తెలిపారు. గ్రామాలలో లీకేజీలు ఉన్న పైపులైన్లను గుర్తించి మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలను సమన్వయ పరుస్తూ పైప్ లైన్ల లీకేజీలను అరికట్టి నల్ల కలెక్షన్ లేని ఇళ్లకు నూతన నల్ల కలెక్షన్ ఏర్పాటుచేసి తాగునీరు సరఫరా చేయాలన్నారు. ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులను ప్రతి 10 రోజులకు ఒక సారి శుభ్రపరుస్తూ, క్లోరినేషన్ చేయాలన్నారు. మరమ్మతులో ఉన్న చేతి పంపులకు, బోర్ వెల్ లకు మరమ్మతులు చేయించి, ఓపెన్ బోర్లకు సేఫ్టీ చర్యలు చేపట్టి పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలన్నారు. వేసవిలో నీటి ఎద్దడి ఉండే గ్రామాలు, కాలనీలలో ప్రత్యేక వాటర్ ట్యాంకర్ల ద్వారా తాగు నీటిని సరఫరా చేయాలన్నారు. గత సంవత్సరం హరితహారం మొక్కలను సంరక్షిస్తూ చనిపోయిన మొక్కల జాబితా తయారు చేయాలన్నారు. గ్రామాలలో ఎలాంటి సమస్య ఉన్న స్థానిక ఎపీడీఓలకు , డీపీఓకు, జిల్లా కలెక్టర్‌కు సమాచారం అందించాలన్నారు. 15 రోజుల తర్వాత స్పెషల్ ఆఫీసర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి గ్రామాలలో స్వయంగా పర్యటిస్తూ మండల కేంద్రాల సైతం సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టం కె వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయితీ అధికారి ఆశాలత, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సరుకుల్లో నాణ్యత పాటించాలి

- ఐటీడీఏ డీడీ పోచం

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

జీసీసీ నుండి వచ్చే సరుకుల సరఫరాలో నాణ్యత లేకుంటే టెండర్లు రద్దు చేస్తామని ఐటీడీఏ డీడీ పోచం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లకు సరఫరా చేసే సరుకులపై టెండర్లు వేసిన వారి నుంచి సేకరించి శాంపిల్స్‌ను అధికారులు, హెచ్‌డబ్ల్యూఓల ఆధ్వర్యంలో పరిశీలించారు. అనంతరం పోచం మాట్లాడుతూ ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ వరకు సరుకులను సరఫరా చేయడానికి టెండర్ దారులు ముందుకు వచ్చారన్నారు. నాణ్యతతోకూడిన సరుకులు క్రమం తప్పకుండా సరఫరా ఇవ్వాలన్నారు. హెచ్‌డబ్ల్యూఓలు దిగుమతి చేసుకునే ముందు సరుకులను పరిశీలించిన తర్వాతనే గోదాంలోకి అనుమతి ఇవ్వాలన్నారు. ఏ సరుకు నాణ్యత లేకున్నా వెంటనే దానిని రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌సీఓ ఆగస్టిన్, జీసీసీ డీఎం ప్రతాప్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్, మేనేజర్లు, హెచ్‌ఎంలు, గోదాం క్లర్క్స్ పాల్గొన్నారు.

సర్పంచ్, వార్డుమెంబర్లకు సన్మానం

నవతెలంగాణ-గణపురం



మండలంలోని మైలారం గ్రామపంచాయతీలో స్పెషలాఫీసర్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సర్పంచును, వార్డు మెంబర్లను సన్మానించారు ఐదు సంవత్సరాలు గ్రామ అభివృద్ధికి పాటుపడిన పాలకవర్గానికి వీడ్కోలు పలికారు. సర్పంచ్ నల్లని అరుణా తిరుపతి, ఉపసర్పంచ్ తోట వెంకటరెడ్డి ఎంపిటిసి మారగాని సరస్వతి శ్రీనివాస్, వార్డు సభ్యులు నగవత్ సంగీత దౌడు వసంత, దౌడు వివేక్, జిట్టే భాగ్యలక్ష్మి, పెద్ద రవి, బండ్ల చంద్రమౌళి, కో ఆప్షన్ సభ్యులు దౌడు సుమలత, దౌడు రవికాంత్, భైరగాని కుమారస్వామి, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

స్పెషల్ అధికారికి ఘనంగా సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని కొయ్యూర్ గ్రామపంచాయతీలో స్పెషల్ ఆఫీసర్‌గా పంచాయితీ రాజ్ ఏఈ అశోక్‌కు మాజీ సర్పంచ్ సిద్ది లింగమూర్తి ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు అభివృద్ధికి సహకరించిన గ్రామ ప్రజలు, పాలకవర్గం, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పగడాల ప్రసాద్ గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచులకు ఆత్మీయ వీడ్కోలు


నవతెలంగాణ -మహాముత్తారం



సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసిన సందర్భంగా శుక్రవారం మహా ముత్తా రం రైతు వేదికలో ఎంపీపీ రత్నం సుభద్ర అధ్యక్షతన సన్మాన కార్యక్రమం జరిగింది. జెడ్పీ కో-ఆప్షన్ లింగమల్ల శారద హాజరై మాట్లాడారు. సర్పంచ్ ల పదవీ కాలం లో చేసిన పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులు మంత్రి దృష్టికి తీసుకెళ్లి చెల్లించేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఎంపీపీ రత్నం సుభద్ర మాట్లాడుతూ.. సర్పంచ్‌లు పదవీ బాధ్యతలు లేవని బాధపడకుండా ప్రజలలో ఉంటూ సేవ చేసి మళ్లీ ఎన్నికల బరిలో నిలిచి పదవి పొందాలని అన్నారు. ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ.. పదవీ కాలం పూర్తి కావడం బాధగా ఉందని, కానీ వారు పనులు చిర స్థాయిగా ఉంటాయని అన్నారు. మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్ రావు, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ, తహసీల్దార్ డి శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి యం శ్రీనివాస్ రావు, పిఆర్ ఏఈ యం రమేష్ బాబు, మండల వ్యవసాయ శాఖ అధికారి సతీష్ కుమార్ , గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ వార్షికోత్సవ సన్మానం

నవతెలంగాణ -మహాముత్తారం



జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం 18వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మండలంలో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. మండలంలో ఎక్కువ పని దినాలు కల్పించి మండలానికి వన్నె తీసుకొచ్చిన పంచాయతీ సెక్రెటరీ లింగాల ప్రసాద్, ములుగు పల్లి, ముత్తారం ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీని ఎంపీపీ రత్నం సుభద్ర సడవల్లి, జెడ్పీటీసీ లింగమల్ల శారద దుర్గయ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ఆంజనేయులు, ఎంపీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వార్డు సభ్యులకు కాంగ్రెస్ సన్మానం

నవతెలంగాణ-గణపురం



చెల్పూర్ గ్రామం అభివృద్ధికి పాటుపడిన కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఎంపీపీ కావాటి రజిత-రవీందర్ చెల్పూర్ ఎంపీ టీసీ-3 పోనగంటి సుధర్మ-మాలహల్ రావు, మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశ్వర్లు మాజీ ఎంపీటీసీ బైరగొని సరిత-తిరుపతి, చెల్పూర్ శివాలయం చైర్మన్ రామదాసు ప్రభాకర్, చెల్పూర్ శివాలయం వైస్ చైర్మన్ జెట్టి కనకరాజు చెల్పూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దారకొండ శంకర్, పార్టీ గణపురం మండల సోషల్ మీడియా కన్వీనర్ వేముల వంశీ, చెల్పూర్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు తీగల శ్రీకాంత్, ఉపాధ్యక్షులు నెరేళ్ల శ్రీను అధ్యక్షులు, అడపా శ్రీనుతోపాటు సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఇల్లు దగ్ధం.. రూ.3లక్షల ఆస్తి నష్టం



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని రాజుపేట గ్రామానికి చెందిన మోదుగు రాములు ఇల్లు గురువారం రాత్రివిద్యుద్ఘాతంతో దగ్ధమైంది. బాధితుడి కథనం మేరకు సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి నిద్రించే సమయంలో అకస్మాత్తుగా సంభవించిన షాట్ సర్క్యూట్ మూలంగా ఇల్లు అంటుకుందని మంటలు ఆర్పే ప్రయత్నం చేసిన ఫలితం లేకుండా పోయిందని వాపోయాడు. ఇల్లు ఇంట్లో వున్న సామగ్రి, నగదు, పొలం కాగితాలతో సహా అన్ని అగ్నికి ఆహుతయ్యాయని సుమారు రూ.3లక్షల ఆస్తి నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశాడు.

ప్రభుత్వ సాయం అందేలా చర్యలు : తహాశీల్దార్ వీరస్వామి

శుక్రవారం రజుపేటకు వెళ్లిన తహాశీల్దార్ షాట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు కాలిపోయి వీధిన పడ్డ రాములు ఇంటికి చేరుకుని అతడిని పరామర్శించారు. 50 కిలోల బియ్యాన్ని బాధితుడికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాములుకు ప్రభుత్వం నుండి అందవలసిన ఆర్థిక సాయం త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట, డిటి మల్లేశ్వర రావు,ఆర్ఐ కుమారస్వామి వున్నారు.



జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆర్థికసాయం

ఇల్లుకాలి సర్వం కోల్పోయిన రాములు కుటుంబాన్ని శుక్రవారం ఉదయం జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ ట్రస్ట్ సభ్యులు కలిశారు. తమ వంతుగా బాధితుడికి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు 25 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జ్వాలా ట్రస్ట్ సభ్యులు రాకేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక అధికారిగా దామోదర స్వామి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఏటూర్ నాగారం మేజర్ గ్రామ పంచాయతీ ప్రత్యేక పాలన అధికారిగా ఐటీడీఏలోని ఏఓగాపనిచేస్తున్న దామోదరస్వామి శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. సర్పంచ్ పదవీ కాలం ముగియడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికార పాలనను షురూ చేశారు. ఎట్టకేలకు గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక పాలన మొదలైంది. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.



ప్లాస్టిక్ రహిత మేడారం కోసం సహకరిద్దాం

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మేడారం జాతరలో ప్లాస్టిక్ నిర్మూలన చేపడుతామని, ప్రతి ఒక్కరు ప్రకృతి హానీ కలిగించే వస్తువులు వాడొద్దని మనం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు చౌలం శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులతో మనం వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ప్లాస్టిక్ నిర్మూలనపై ఏటూరు నాగారం నుంచి వై జంక్షన్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. మేడారంలోని సమ్మక్క సారలమ్మ జాతరలో ప్లాస్టిక్ వస్తువులు వాడొద్దన్నారు. భక్తులు ఇంటి దగ్గర నుంచి ప్లాస్టిక్ వస్తువులు తీసుకురావద్దని కోరారు. పర్యావరణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ సాంబశివరావు, సత్యారావు, సుమన్, రాజేష్, రాజన్న పోరిక శంకర్, నాగరాజు, సారయ్య, రాజు, రాములు, శ్రీను, సరళ, వాణిశ్రీ, సరస్వతి, మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు కార్డెన్ సెర్చ్ : డీఎస్పీ రాములు

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి



నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు డీఎస్పీ రాములు అన్నారు. శుక్రవారం మండలంలోని మొట్లపల్లి గ్రామంలో పోలీసు బలగాలతో కలిసి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి వాహనాలు తనిఖీ చేశారు. ఈ తనిఖీలో నెంబర్ ప్లేట్ లేని 22 వాహనాలను, మూడు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ... గ్రామాల్లో యువత గంజాయి, గుట్కా,మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.మద్యం తాగి వాహనాలు అతివేగంగా, అజాగ్రత్తగా నడపవద్దని కోరారు.వీటితో కలిగే ప్రమాదాల వలన చాలా కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు.డ్రంక్ అండ డ్రైవ్ లో దొరికితే జరిమానతో పాటు జైలు శిక్ష పడుతుందన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని ఒకవేళ ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. యువత ఆన్ లైన్ మోసాలకు బలవుతున్నారని ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లోకి అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. గంజాయి ఎవరైనా పండించిన, అమ్మినా, గుడుంబా ఎవరైనా అమ్మినా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సిఐ వేణుచందర్, మొగుళ్ళపల్లి ఎస్సై మాధవ్ గౌడ్, చిట్యాల ఎస్సై రమేష్, రేగొండ ఎస్సై రవికుమార్, ఘనపురం ఎస్సై సాంబమూర్తి పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

'కుష్టు 'పట్ల అవగాహన సదస్సు

నవతెలంగాణ-మహాదేవపూర్



జయశంకర్(భుపాల్ పల్లి) జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్.మధుసూధన్ గారి ఆదేశానుసారంగా అంబట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సూరారం గ్రామములోని ప్రాథమిక పాఠశాల మరియు జిల్లా ప్రాథమికొన్నత పాఠశాలలో శుక్రవారం కుష్టు వ్యాధి నిర్మూలన అవగాహన కార్యక్రమం నిర్వహించి స్పర్శ లేని మచ్చలు ఉన్నట్లు అయితే ఈ వ్యాధి కారకంగా మారుతుంది, వ్యాధి సోకే విధానం వ్యాధి లక్షణాలు వ్యాధి వలన కలిగే నష్టాలు అంగవైకల్యం వ్యాధి నిర్మూలన గురించి అవగాహన చేయడం జరిగినది. ఎలాంటి అనుమానిత మచ్చలు ఉన్నా ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సంప్రదించడి. కుష్టు వ్యాధి సోకినట్లు అయితే మందులు అందుబాటులో ఉన్నాయి,ఉచితంగా లభించును అని నొడల్ పర్సన్ సత్య నారాయణ వివరించారు. ఇట్టి కార్యక్రమంలో ఏఎన్ఎం శైలజ, హెచ్ఎం పురుషోత్తం, ఎస్ఏలు ఈశ్వరమ్మ, రజిత, సునిత, శంకర్, రమాదేవి, రవిందర్, వెంకటేశ్వర్లు, స్వరూప, ఆశాలు సారక్క, శ్రీదేవి పాల్గొన్నారు.



పంచాయతీ కార్యదర్శుల కమిటీఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్ నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. మల్హర్‌రావు మండలంలోని15 గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొని నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా చేల్కల రాజు, గౌరవాధ్యక్షులుగా జెల్లల శేఖర్, ప్రధాన కార్యదర్శిగా వేల్పుల సరిత, ఉపాధ్యక్షులుగా పగడాల ప్రసాద్, కోశాధికారిగా చల్ల ప్రవీణ్ కుమార్, సోషల్ మీడియా ఇన్చార్జిగా తొగరి సాయిచరణ్, కమిటీ సభ్యులుగా మారుపాక కుమారస్వామి, కర్ణకంటి నరేష్, బంటు సమ్మరాజు, మస్కుల భాస్కర్, సామల వెన్నెల, అజ్మీర సునీత, పైడాకుల రమేష్, బట్ట శివప్రసాద్, పెంచాల సతీష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



- మంత్రి శీధర్‌బాబు సోదరుడు శ్రీనుబాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

యువత చదువుతోపాటు ఆటల్లో రాణించాలి

యువత చదువుతోపాటు ఆటల్లో రాణించాలని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీను బాబు అన్నారు.కాటారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న శ్రీపాద స్మారక ఐదు మండలాల స్థాయి జీపిఎల్ -1 క్రికెట్ టోర్నమెంట్ ను టోర్నమెంట్ ప్రారంభించినట్లుగా యూత్ కాంగ్రెస్ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడారు క్రీడల వలన మానసిక ఒత్తిడిని తగ్గించే అవకాశం ఉంది కావున అందరూ సాధ్యమైనంత వరకు ఈ క్రీడలో అయిన రోజులో కొంత సమయం కేటాయిస్తే ఆరోగ్య వంతంగా జీవించ వచ్చి అని తెలిపారు.యువకులు కేవలం చదువుతూనే కాకుండా క్రీడా రంగం లో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించే అవకాశం ఉందని అలాగే యువతి యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడా రంగం లో ముందుకు వెళ్ళాలని కోరారు.

గుడాడుపల్లిలో పాలకవర్గం పదవీ విరమణ

- సన్మానించిన జెడ్పీ వైస్ చైర్‌పర్సన్

నవతెలంగాణ- భూపాలపల్లి టౌన్



భూపాలపల్లి మండలం గుడాడుపల్లి గ్రామ పంచాయతీ పాలక వర్గానికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఐదేళ్ల పంచాయతీ పాలకవర్గం పదవీకాలం విజయవం తంగా ముగియడంతో శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పి వైస్ చైర్పర్సన్ కల్లెపు శోభ రఘుపతిరావు ఆధ్వర్యంలో గుడాడుపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ ఉడుత లక్ష్మి ఐలయ్యతో పాటు ఉపసర్పంచ్, వార్డు సభ్యులను, కో ఆప్షన్ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేశారు. ఈ సందర్భంగా కల్లెపు శోభ రఘుపతిరావు మాట్లాడుతూ పదవీకాలం సహజమని రానున్న రోజుల్లో మరింత ఉన్నత పదవులు చేపట్టి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

హాజరు కానున్న మంత్రి దుద్దిళ్ల

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల సర్వసభ సమావేశం ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ రాణి భాయ్ ఎంపీడీవో రవీందర్ నాథ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు హాజరవుతున్నారని, సభ్యులు సకాలంలో హాజరు కావాలని, అధికారులు పూర్తి సమాచారంతోహాజరు కావాలని కోరారు

జీపీఎల్ వన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ-మహాదేవపూర్



కాటారం సబ్ డివిజన్ పరిధిలో శ్రీపాద స్మారక ఐదు మండలాల స్థాయి జీపీఎల్ వన్ క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు ప్రారంభించారు. కాటారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. అనంతరం శ్రీను బాబు మాట్లాడుతూ క్రీడల వల్ల మానసికోల్లాసం కల్గుతుందని అన్నారు. క్రీడలకు రోజులో కొంత సమయం కేటాయిస్తే ఆరోగ్యవంతంగా జీవించ వచ్చని తెలిపారు. యువత క్రీడా రంగంలో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

నల్లడబ్బు వెనక్కి తేవడంలో బీజేపీ ప్రభుత్వం విఫలం

- 16న గ్రామీణ భారత్ బంద్
- జయప్రదం చేయాలి : పాలం రాజేందర్

నవతెలంగాణ -మహాముత్తారం

స్విస్ బ్యాంక్ నుండి నల్లధనాన్ని వెనక్కితెచ్చి ప్రతి పేద వాడి అకౌంట్‌లో రూ.15లక్షలు జమ చేస్తామన్న హామీ అమలులో కేంద్ర బీజేపీ ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ అన్నారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విజయవంతం చేయాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం మహా ముత్తారం



మండల లోని కోనంపేటలో కరపత్రాలు పంచుతూ మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు హామీ ఇచ్చి విస్మరించిందని అన్నారు. నేడు నిరుద్యోగం గరిష్ట స్థాయికి చేరిందని, ధరల నియంత్రణలోనూ చేతులెత్తేసిందని అన్నారు. కనివిని ఎరగని రీతిలో ధరలు పెరిగాయని, పెట్రోలు ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం పనుల వాటాను 243 శాతానికి పెంచిందని అన్నారు ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులు కార్పొరేట్ల పరం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నేషనల్ మానిటైజేషన్ పాలసీ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామంటూనే ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటుపరం చేస్తుందని మండిపడ్డారు. కార్మిక చట్టాలను రద్దుచేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చిందని ఆరోపించారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. ఉపాధి హామీ బలోపేతం చేసి 200 రోజుల పని కల్పించి రోజు కూలీ రూ.600 ఇవ్వాలని కోరితే అంగీకరించడం లేదని అన్నారు. పంటకు గిట్టుబాటు ధర, పోడు సాగుదారులకు పట్టాలు, జాతీయ నూతన అటవీ విధానం రద్దు, తదితర వాటి కోసం చేపట్టే గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్, జిల్లా కమిటీ సభ్యులు చిడం వెంకటేష్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు మల్లయ్య, చిడం జగన్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి : ఆదినారాయణ

నవతెలంగాణ-మంగపేట



పూర్తిగా ధ్వంసమై రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న చేరుపల్లి, బిక్షంపేట గ్రామాల మధ్య గల ప్రధాన రహదారికి ఆర్ అండ్ బీ అధికారులు మరమ్మత్తులు చేయాలని, రహదారినీ ధ్వంసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల శాక అధ్యక్షుడు ముత్తినేని ఆదినారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. కొంతమంది వ్యవసాయ దారులు తమ పంట పొలాలకు నీరు పెట్టుకునేందుకు ఇష్టానుసారంగా ఆర్ అండ్ బీ రోడ్డును తవ్వి పైప్ లైన్ వేసుకున్నారని తవ్విన రోడ్డును సక్రమంగా పూడ్చక పోవడంతో పైపులు పగిలి రోడ్డు పాడైపోయిందన్నారు. వ్యవసాయదారులకు తోడు మిషన్ భగీరథ పైపులైన్, గ్రామ పంచాయతీ పైపు లైన్ కోసం కూడా రోడ్లను తవ్వి ధ్వంసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లను తవ్వ కూడదని పలు మార్లు సంబంధిత ఆర్ అండ్ బి అధికారులకు, పంచాయతీ అధికారులకు చెప్పినా పట్టిం చుకోలేదని తెలిపారు. ఎవరి ఇష్టానుసారంగా వారు రోడ్లను తవ్వి ధ్వంసం చేయడంతో వాహన దారులు, బస్సు డ్రైవర్ లు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు స్పందించి రోడ్ల మరమ్మతు చేయడంతో పాటు రోడ్లను ధ్వంసం చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని కోరారు.

పోస్టాఫీస్ ఏర్పాటు చేయాలి : ఆర్టీఐ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని ఎల్లారెడ్డి పల్లె గ్రామంలోపోస్టాఫీస్ ఏర్పాటు చేయాలని ఆర్టీఐ నేత చర్లపల్లి వెంకటేశ్వర్ గౌడ్ డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎల్లారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో 1270 మంది జనాభా కలిగి దినదినాభివద్ధి చెందుతున్నదని అన్నారు. వివిధ రకాల వర్తక వ్యాపార దుకాణాలు,ఫర్టిలైజర్ షాప్ లతోపాటు, ఉద్యోగులు, వివిధ వర్గాల వారు ఉంటున్నారని తెలిపారు. వద్ధాప్య, వికలాంగుల, ఒంటరి మహిళ,విడో వివిధ రకాల పెన్షన్‌లు సుమారు 200 మంది లబ్దిదారులు పెన్షన్ కోసం రెండు కిలోమీటర్ల దూరం ఉన్న పిడిసిల్ల గ్రామ పోస్టాఫీస్‌కు వెళ్లాల్సి వస్తుందని అన్నారు. దీంతో పోస్టల్ పథకాలకు దూరమవుతున్నారని, తక్షణమే జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ స్పందించి అధిక జనాభా వున్న ఎల్లారెడ్డి పల్లెలో పోస్టాఫీసు ఏర్పాటు చేయాలని కోరారు.

పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా సచిన్‌ను ప్రకటించాలి : రవీందర్

నవతెలంగాణ -మహాముత్తారం

పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గోమాస సచిన్‌ను ప్రకటించాలని నేతకాని మండల యూత్ అధ్యక్షులు గోగు రవీందర్ అన్నారు. శుక్రవారం నవతెలంగాణతో మాట్లాడారు. తెలంగాణ మలి దశ ఉద్యమం లో తనవంతు పాత్ర పోషించి ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లా ల పరిధిలో యూనివర్సిటీ విద్యార్థులను , యువత ను ఏకం చేసి రాష్ట్ర సాధనలో తనవంతు పాత్ర పోషించిన యువ నాయకులు, విద్య వేత్త, సామాజిక ఉద్యమ కారుడు, అంబేద్కరిస్ట్, పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ యువ నాయకులు గోమాసే సచిం అని అన్నారు.నేటి చదువుకున్న యువత యువ నాయకత్వాన్ని కోరుకుంటుందని,చదువుకున్న విద్య వంతుల తోనే ఈ మార్పు సాధ్యంఅని,భావితరాలకు బాటలు వేసే యువ నాయకత్వం ఈ దేశానికి చాలా అవసరమని అన్నారు.గోమాసే సచిన్ గతంలో పెద్దపల్లి పార్లమెంట్ అభివద్ధి గురించి సూచించిన నూతన ఆలోచన విధానంతో పాటు కొన్ని వేల మంది చదువుకున్న యువతను ఆలోచింప చేసిందని అన్నారు. ఇలాంటి నాయకులు సమాజానికి అవసరమని అన్నారు. కాంగ్రెస్ అధిష్టానం సచిన్‌కి పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ కేటాయించి, ఈ పార్లమెంట్ పరిధిలో ఉన్న కొన్ని లక్షలు మంది చదువుకున్న యువత యొక్క అకాంక్ష నెరవేర్చాలని కోరారు.

సదరన్ క్యాంప్ బుకింగ్ లో అక్రమాలు అరికట్టాలి

బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

నవతెలంగాణ-మహాదేవపూర్

సదరం క్యాంపు బుకింగ్ స్లాట్స్ నిర్వహణలో అనేక అక్రమాలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సదరం క్యాంప్ నిర్వహణకు గురువారం సాయంత్రం జిల్లా పౌర సంబంధాల అధికారి ప్రెస్ నోట్ విడుదల చేయగా ఇదే అదనుగా దళారులు రంగ ప్రవేశం చేసి అధికారులతో కుమ్మక్కై రాత్రికి రాత్రే అనర్హులతో స్లాట్సు బుక్ చేసుకున్నారని అన్నారు. అర్హులైన వికలాంగులు ఉదయం స్లాట్సు బుక్ చేసుకొనుటకు మీసేవ కేంద్రాలకు వెళ్లఆ అన్ని స్లాట్సు బుకింగ్ అయ్యాయని చెప్పడంతో వికలాంగులు తీవ్ర నిరాశకులోనయ్యారని అన్నారు. శారీరక, చెవిటి, మూగ కంటి చూపు మానసిక అంగవైకల్యం కలిగిన వికలాంగుల కోసం ప్రతి కేటగిరిలో కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి 25, రెన్యువల్ చేసుకునే వారికి కేవలం 25 మందికి మాత్రమే అవకాశం కల్పించడం సరికాదన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సదరం క్యాంపులో జిల్లా కేంద్రంలో కాకుండా మండలాల వారీగా క్యాంపులు నిర్వహించడంతోపాటు స్లాట్ ల బుకింగ్ సంఖ్యను పెంచాన్నారు.

ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు పట్ల హర్షం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో ని శ్రీ గర్భ గౌరీ ఆలయ అభివద్ధి కి నిధులు మంజూరుపట్ల హర్షం వ్యక్తం చేశారుఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆలయ చేర్మెన్ మాదుగుల చంద్రశేఖర్,ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు,కార్యదర్శి నర్సింహాస్వామి, తెలిపారు. ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఆలయ అభివృద్ధికి జడ్పీటీసీ చొరవతో నిధులు మంజూరు చేశారని తెలిపారు, ఆలయానికి వచ్చే వారికి మంచినీటి సౌకర్యం కొరకు బోరు, షెడ్ నిర్మాణం చేపట్టనున్నట్లు వారు తెలిపారు.

వైస్ ఎంపీపీ అశోక్ పరామర్శ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బుద్దారం గ్రామానికి చెందిన వద్దురాలు కోలా పుశమ్మ అనారోగ్యంతో మృతిచెందాడు. శుక్రవారం పుశమ్మ మృతదేహానికి వైస్ ఎంపీపీ అశోక్ పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనవెంట సంగేపు రవీందర్, కొప్పూరి కనకయ్య, అల్లేపు రాజయ్య దైద రవి, వైనాల ఆదిరెడ్డి, చెలుమల్ల రాజేందర్ తదితరులు ఉన్నారు.

భ్రమలు కల్పించడానికే కేంద్ర ఓట్‌ఆన్ అకౌంట్ బడ్జెట్'

సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి

భ్రమలు కల్పించడానికి కేంద్ర ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ఉందని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. శుక్రవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ పై ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కార్పొరేట్లకు లాభాలు కట్టబెట్టడానికి, ఓటర్లను భ్రమల్లో పెట్టే బడ్జెట్‌గా భావిస్తున్నామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రకటించిన బడ్జెట్ అని, ఈ బడ్జెట్ దారిద్ర్యరేఖకు దిగువనున్నవారికి ప్రయోజనం కల్పించే బడ్జెట్ కాదని తెలిపారు. గత బడ్జెట్ రు.45లక్షల కోట్లు కాగా, 2024-25 సంవత్సరానికి రు.47.6 లక్షల కోట్లతో మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టారని తెలిపారు. గత బడ్జెట్లల్లో దేశంలో 25 కోట్ల మందిని దారిద్ర్యరేఖ నుండి ఎగువకు తెచ్చామని చెబుతూనే, మరోవైపున దారిద్ర్యరేఖలో మగ్గుతున్న వారికి రానున్న ఐదేళ్ళు ఐదు కిలోల చొప్పున ఉచిత బియ్యం సరఫరా చేస్తానని ప్రకటించారన్నారు. పేదలు, యువకులు, మహిళలు, రైతులే ప్రధాన లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించామని చెప్పినప్పటికీ పేదల పరిస్థితి మరింత దిగజారే పరిస్థితి నెలకొందన్నారు. ఉపాధిహామీ నిధులు 2022-23లో రు.91వేల కోట్లు వ్యయం చేయగా, 2024-25లో రు.86వేల కోట్లకు, ఆహార సబ్సిడీ రు.3లక్షల కోట్ల నుండి రు.2.63 లక్షల కోట్లకు, ఎరువుల సబ్సిడీని రు.2.55 లక్షల కోట్ల నుండి రు.1.68 లక్షల కోట్లకు తగ్గించారని వివరించారు. కేంద్రం ఒకవైపు నిత్యావసర సరుకుల ధరలు పెంచుతూ, మరోవైపు సబ్సిడీలకు కోత పెడుతుందన్నారు. నిరుద్యోగం, ఆరోగ్యం తదితర సమస్యలను ప్రస్తావించకుండా రామమందిరం నిర్మాణం ద్వారా రానున్న కాలంలో దేశం అభివృద్ధిలోకి వస్తుందని, 2047 నాటికి దేశంలో దారిద్ర్యం పూర్తిగా నిర్మూలించబడుతుందని ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో ప్రకటించడం ప్రజలను మోసం చేయడమేనని తెలిపారు





ఆ మోరికి మోక్షం కలిగింది...

- హర్షం వ్యక్తం చేస్తున్న వార్డు ప్రజలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని రుద్రారం గ్రామంలో 10వ వార్డులో 2018లో రోడ్డుపై విరిగిపోయిన మోరికి గురువారం అర్ధరాత్రి మోక్షం కలిగింది. తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య గురువారం రాత్రి రోడ్డుపై మోరి వేయించి ఎర్ర మొరంతో తాత్కాలిక మట్టి రోడ్డు నిర్మాణం యుద్ధపాదికన పనులు చేయించారు. దీంతో వార్డు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. 10వ వార్డులో మోరి విరిగిపోయి,రోడ్డు,డ్రైనేజీ అస్త వ్యస్తంగా తయారవడంతో ప్రజలు రాత్రివేళల్లో బయటకు వెళ్లాలంటే ఏ క్షణంలో ఏ ప్రమాదాలు సంభవిస్తాయోని భయాందోళనకు గురైయ్యే వారు. విరిగిన మోరి,రోడ్డు,డ్రైనేజీ నిర్మాణం చేయాలని పంచాయతీ పాల కవర్గానికి ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామ స్తులు తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీ పాలకవర్గం పదవులకు గురువారం కాలం చెల్లింది. ఇక 10వ వార్డులో అభివృద్ధి పనులు చేసే నాథుడు లేడా అనుకున్న క్రమంలో గ్రామం నుంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్న బడితేల రాజయ్య మంత్రి దుద్దిళ్ల ఆదేశాల మేరకు గురువారం అర్ధరాత్రి అభివృద్ధి పనులు చేపట్టారు. గుంతల మయమైన రోడ్లను ఎర్ర మొరంతో తాత్కాలిక రోడ్లు వేయడంపై ప్రజలు రాజయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రూ. 2.50 లక్షల ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొండంపేట గ్రామానికి చెందిన తుంగెడ ప్రకాష్ రావు ఇటీవల అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చేరింది. వైద్య ఖర్చుల సహాయ నిమిత్తం ఆమె కుటుంబ సభ్యులు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీధర్‌బాబును ఆశ్రయించారు. ఇందుకు మంత్రి దుద్దిళ్ల రూ.2.50లక్షల విలువైన ఎల్‌ఓసిని మంజూరు చేయించారు .శుక్రవారం ఆస్పత్రి సహాయకులు బాధిత కుటుంబానికి ఎల్‌ఓసి పత్రాన్ని అంద జేశారు.

ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభం

నవతెలంగాణ-మల్హర్‌రావు

గ్రామపంచాయితీల్లో సర్పంచ్‌ల పదవీకాలం గురువారంతో ముగిసింది. ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన శుక్రవారం ప్రారంభమైంది. రాష్ట్ర ఎన్నికల సంఘం పంచాయతీ ఎన్నికలకు సిద్ధం కావాలని డిసెంబర్ నెలలోనే ఆదేశించింది. కొత్తగా కొలువుతీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందుకు సంసిద్ధత చూపక పోవడంతో ప్రత్యేక అధికారుల పాలన అనివార్యమైంది. దీంతో శుక్రవారం జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ భవేస్ మిశ్రా ఆదేశాల మేరకు 241 పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. మండలంలో 15 గ్రామపంచాయితీల్లో 8మంది ప్రత్యేక అధికారులు బాధ్యతలు చేపట్టారు. ఆన్ సాన్‌పల్లి, నాచారం గ్రామాలకు హరిత (ఆర్ డబ్ల్యూఎస్), చిన్నతూండ్ల, మల్లారం గ్రామాలకు ఏ.సుధాకర్ (మండల వ్యవసాయ అధికారి) దుబ్బపేట, వళ్లెంకుంట గ్రామాలకు విక్రమ్ కుమార్(ఎంపిఓ) ఎడ్లపల్లి, కొయ్యూర్ గ్రామాలకు అశోక్ కుమార్(పిఆర్‌ఏఈ) కొండంపేట, ఇప్పులపల్లి గ్రామాలకు ఎస్ శ్రీనివాస్ (డిప్యూటి తహసీల్దార్), అడ్వాలపల్లి, పెద్దతూండ్ల గ్రామాలకు నరసింహమూర్తి(ఎంపిడిఓ), రుద్రారం, మల్లంపల్లి గ్రామాలకు శ్రీనివాస్ (మండల తహశీల్దార్),తాడిచెర్ల గ్రామానికి అవినాష్ మండల(స్పెషల్ అధికారి) అధికారులు బాధ్యతలు చేపట్టారు.

మొగుళ్ళ పల్లి : మండలంలోని 25 గ్రామాలకు గాను ఒక్కొక్క అధికారి రెండు గ్రామాలకు గాను 13 మంది ప్రత్యేక అధికారులు బాధ్యతలు స్వీకరించారు.ఆకినపల్లి, ఇప్పలపల్లి ఎం భాస్కర్, వేములపల్లి, బంగ్లాపల్లి పి.సురేందర్ రెడ్డి,గుడిపహాడ్, కాసులపడు వి. దివ్య, గుండ్లకర్తి,మొట్లపల్లి ఎల్ కుమారస్వామి, ఇస్సిపేట,చింతలపల్లి పి వీరస్వామి, పోతుగళ్ళు, కొరికిశాల కె అమ్రాపాలి, మేదరమెట్ల, అంకుషాపురం, ఎ శ్రీరాం నాయక్, మొగుళ్ళపల్లి సునీత, ముల్కలపల్లి, గణేష్‌పల్లె, బి. వెంకటేశ్వర్లు, నర్సింగపూర్, మెట్టుపల్లి సిహెచ్ వెంకటస్వామి,పెద్దకోమటి పల్లి, పర్లపల్లి ఎం. వేణుగోపాల్, పిడిసిల్ల, ఎల్లారెడ్డి పల్లె వి.కష్ణవేణి,రంగపురం, పాత ఇస్సిపేట. జె. సునీత ప్రత్యేక అధికారులుగా కొనసాగుతారు.

మొగుళ్ళపల్లి : మండలంలోని 25 గ్రామాలకు గాను ఒక్కొక్క అధికారి రెండు గ్రామాలకు గాను 13 మంది ప్రత్యేక అధికారులు బాధ్యతలు స్వీకరించారు.ఆకినపల్లి, ఇప్పలపల్లి ఎం భాస్కర్,వేములపల్లి, బంగ్లాపల్లి పి.సురేందర్ రెడ్డి,గుడిపహాడ్, కాసులపడు వి. దివ్య,గుండ్లకర్తి,మొట్లపల్లి ఎల్. కుమారస్వామి,ఇస్సిపేట,చింతలపల్లి పి. వీరస్వామి,పోతుగళ్ళు,కొరికిశాల కె. అమ్రాపాలి,మేదరమెట్ల,అంకుషాపురం, ఎ. శ్రీరాం నాయక్,మొగుళ్ళ పల్లి సునీత,ముల్కలపల్లి, గణేష్ పల్లె, బి. వెంకటేశ్వర్లు,నర్సింగపూర్, మెట్టుపల్లి సిహెచ్. వెంకటస్వామి,పెద్దకోమటి పల్లి, పర్లపల్లి ఎం. వేణుగోపాల్, పిడిసిల్ల,ఎల్లారెడ్డి పల్లె వి.కష్ణవేణి,రంగపురం, పాత ఇస్సిపేట. జె. సునీత లు ప్రత్యేక అధికారులుగా కొనసాగుతారు.

మహాముత్తారం : మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీ లకు 11మంది గేజిటెడ్ అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా వారు శుక్రవారం ప్రత్యేక అధికారులుగా భాధ్యతలు చేపట్టారు. మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్ రావు మహముత్తారం, ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు కనుకునూరు, రెడ్డి పల్లి, సింగంపల్లి, యం శివరాజం మాదారం జీలపల్లి, సిహెచ్ యాకయ్య మహబూబ్ పల్లి, యండి కమ్రుదీన్ నల్లగుంట మీనాజీపేట యం శ్రీకాంత్ గండి కాటారం, నర్సింగాపూర్, యం శ్రీనివాస్‌రావు నిమ్మగూడెం, బోర్లగూడెం, తహసీల్దార్ డి శ్రీనివాస్, ములుగు పల్లి, పోలారం రమేష్ బాబు రేగుల గూడెం, స్థంభంపల్లి పికే. సింగారం, డి సందీప్ కోర్లకుంట, వజినెపల్లి స్థంభంపల్లి పిపి , కె సతీష్ ఏఓ యామన్ పల్లి, పెగడపల్లి ప్రేంనగర్ గ్రామాలలో పదవీ బాధ్యతలు చేపట్టినట్టు ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు తెలిపారు.

రమాబాయి అంబేద్కర్ జయంతిని జయప్రదం చేయాలి

- కాళేశ్వరం జోనల్ అధ్యక్షుడు కుమార్ యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

బారత రాజ్యాంగ నిర్మాత, బారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సతీమణి మాత రమాబాయి అంబేద్కర్ 126వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆల్‌ఎంప్లాయీస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ 542 (ఏఈడబ్ల్యుఎస్) జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 11న ఆదివారం మల్హర్ మండలంలోని కొయ్యూర్ కమ్యూనిటీ హాల్‌లో రమాబాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని ఆల్ ఎంప్లాయిస్ సొసైటీ కాళేశ్వరం జోనల్ యూత్ అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని మల్లారం, పెద్దతూండ్ల గ్రామాల్లోని జిల్లా పరిషత్ పాఠశాలల్లో జయంతి ఉత్సవాల ఆహ్వాన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుమార్‌యాదవ్ మాట్లాడారు. ఆల్ ఎంప్లాయిస్ సొసైటీ ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు చేస్తున్న నేపథ్యంలో ఈ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెరుగైన సమాజ నిర్మాణం కృషి చేయాలనుకునేవారు,మహనీయుల అభిమానులు మంథని, కాటారం డివిజన్ల నుంచి ఉద్యోగులు,కార్మికులు,కర్షకులు,అంబేద్కర్ వాదులు,



విద్యార్థులు, మేధావులు, కులమత, లింగ విబేధాలు లేకుండా ప్రజలు వందలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఉత్సవాలకు హాజరైన ప్రతి ఒక్కరికి సొసైటీలో ఉన్న వనరుల మేరకు మాత రమాబాయి జీవిత చరిత్ర గ్రంధాలను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బండి సుధాకర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో ఆరోగ్య వైద్య శిబిరం

నవతెలంగాణ-మహాదేవపూర్

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భూపాలపల్లి జిల్లా ఆర్బీఎస్‌కే వైద్య అధికారులు డాక్టర్ రవి, డాక్టర్ దీప్తి ఆధ్వర్యంలో శుక్రవారం అనీమియా ముక్త్ భారత్ ఆరోగ్య వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులకు అనీమియా వైద్య పరీక్షలు చేసి హిమోగ్లోబిన్ శాతం తక్కువ ఉన విద్యార్థులకు మందులు అందచేసి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాలి నర్సయ్య, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి రమేష్, అధ్యాపకులు సరిత సదాశివ్, సదానందం, సంధ్య, నాగలక్ష్మి, శైలజ, పోచయ్య, పిన్నయ్య



తదితరులు పాల్గొన్నారు.

మోడీ పాలనకు బుద్ధి చెప్పాలి : ప్రజా సంఘాలు

- ప్రజాసంఘాల నాయకుడు అక్కల బాపు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రజలను మోసం చేస్తున్న మోడీ పాలనకు ప్రజలు బుద్ధి చెప్పాలని ప్రజా సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. గురువారం కాటారం మండల కేంద్రం లో విలేకరుల సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు అక్కల బాపు యాదవ్, పీక కిరణ్ మాట్లాడుతూ నేడు మోడీ ప్రభుత్వం కులం పేరు తోటి మతం పేరు తోటి ప్రజలను విభజిస్తూ ప్రజల మధ్య చిచ్చు పెడుతుందన్నారు. దేశ సంపదను కార్పొరేట్ వ్యవస్థకు అప్పగిస్తుందన్నారు. దేశంలో యూనివర్సిటీల కోసం బడులకు కోసమో బడ్జెట్



కేటాయించడం లేదని, గుడులకు గోపురాలకు విగ్రహాలకు వందల కోట్ల రూపాయల ప్రజల ధనం కేటాయిస్తుందన్నారు. మరో పక్క పేద ప్రజలు తిండి లేక ఉద్యోగాలు లేక రైతులకు గిట్టుబాటు ధర లేక కార్మికులకు కనీస వేతనాలు లేక మహిళలకు రక్షణ లేక అతలాకుతలమవుతున్నారని అన్నారు. కానీ, అయోధ్యలో రామ మందిరం అని రాజ్యాంగానికి విరుద్ధంగా రాజకీయాలు నడిపిస్తున్నారన్నారు. మోడీ ప్రధాని అంబానీ బడాబడా కార్పొరేటు పెద్దలకు ప్రభుత్వ రంగాన్ని తాకట్టు పెడుతున్నారని అన్నారు. ఈనేపథ్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మత విద్వేషాలు సృష్టిస్తూ 10 సంవత్సరాల పాలన కొనసాగించిందన్నారు. రాబోయే ఎన్నికల్లో మోడీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో. ప్రజాసంఘాల నాయకులు శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ...

నవతెలంగాణ- రేగొండ

రేగొండ జిల్లా పరిషత్ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కష్ణకుమారి ఆధ్వర్యంలో విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం పాఠశాలలోని9, 10వ తరగతి చదువుచున్న విద్యార్థులు, ఉపాధ్యాయులై వివిధ తరగతులకు బోధనోపకరణాల సహకారంతో రంగు రంగుల డ్రాయింగ్ షీట్లను ఉపయోగించి బోధన చేశారు. డిజిటల్ తరగతులతో స్మార్ట్ క్లాస్ బోధన, ప్రయోగాత్మక బోధన ఎంతగానో అలరించాయి. స్వయంపరిపాలన దినోత్సవంలో ప్రధానోపాధ్యాయులుగా పదవ తరగతి విద్యార్థిని ఎడ్ల సాగరిక వ్యవహరించారు. ప్రణవి, ప్రణయ్ డ్రాయింగ్ టీచర్ గా పని చేశారు. వ్యాయామ ఉపాధ్యాయులుగా, సాయి వర్ధన్, శివసాయి చేశారు. అటెండర్లుగా ఎల్విన్, మహేందర్‌లు, క్రాఫ్ట్ టీచరుగా స్నేహలత వ్యవహరించారు. న్యాయ నిర్ణయితలుగా శ్రీలత, విజయలక్ష్మి టీచర్లుగా వ్యవహరించారు. ఎక్సెల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10 తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత.. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎక్సెల్ ఫౌండేషన్ అధ్యక్షులు శంకర్ పదవతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ తో పాటు రాబోయే బోర్డ్ ఎగ్జామ్స్ కోసం కావలసిన మెటీరియల్ ని అందజేశారు. ఎక్సెల్ ఫౌండేషన్ వ్యవస్థాకులు కట్టంగూరి రాజేష్ రెడ్డి, మనోహర్ రెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వైనాల దేవేందర్, సంధ్యారాణి, శ్యామ్ సుందర్ రెడ్డి, రాధాకృష్ణ, సాంబశివుడు, సాంబయ్య, రంజాన్, షాహిదా బేగం, శ్రీలత, అనసూయ, కోటి, విద్యార్థులు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
శనివారం | ఫిబ్రవరి 03, 2024 | www.navatelangana.com



సర్పంచుల పాత్ర వెలకట్టలేనిది

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర వేల కట్టలేనిదని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పదవీకాలం ముగిసిన సర్పంచులను మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సింగారపు కుమార్, తహసీల్దార్ వినోద్ కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర రెడ్డి, ఎంపీఓ గౌస్, ఏవో కుమార్ యాదవ్, సర్పంచులు పాల్గొన్నారు.

ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

గత అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బు పంపిణీ పై ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆల్ ఇండియా బ్యాక్వర్డ్ పీపుల్ సునామీ పార్టీ అధ్యక్షుడు చీకటి భూపాల గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత ఎన్నికల్లో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, అనుమాండ్ల ఝాన్సీరెడ్డిలపై ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో ఎలక్షన్ కమిషన్ జనగామ జిల్లా కలెక్టర్‌కు విచారణ చేయమని నోటీసు పంపినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విచ్చలవిడిగా డబ్బు పంపిణీ చేయడంతో వారు గెలిచినట్లు తెలిపారు. డబ్బుతో ఓట్లుకొని గద్దెనెక్కడం సమంజసం కాదని విచారణలో అన్ని విషయాలు బయటకి వస్తాయని తెలిపారు.

గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులు వీరే

నవతెలంగాణ-గార్ల

గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశానుసారం అయా పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియామక జాబితాను ఎంపిడివో రవీందర్ శుక్రవారం పత్రికలకు విడుదల చేశారు. గార్ల, సత్యనారాయణపురం జీపిలకు ఎంపిడివో రవీందర్, బాలాజీ తండా, శేరిపురం కు వసుంధర, ముల్కనూరు, చిన్నకిష్టాపురం జీపిలకు ఎంపివో రజని,పినిరెడ్డిగూడెం,గోపాలపురం జీపిలకు వేణు గోపాల్ రెడ్డి, పోచారం, కోట్యానాయక్ తండాలకు ఎఈఎస్‌వి కిషోర్ కుమార్, చిన్నబంజర తండా, పుల్లూరుకు తహశీల్దారు స్వాతి బిందు, బిఆర్ఎస్ తండా, బుద్ధారం ఎఈ అనిల్, మర్రిగూడెం, రాజు తండా జీపిలకు ఎవో కె.రామారావు, మద్దివంచకు సీతారామయ్య, పెద్దకిష్టాపురం, రాంపురంకు డిప్యూటీ తహశీల్దారు సుధాకర్ నాయక్, సీతంపేటకు వంశీ కృష్ణలను నియమించినట్లు తెలిపారు.

హైదరాబాద్ రోడ్డు ప్రమాదంలో గార్ల యువకుడు మృతి

నవతెలంగాణ-గార్ల



హైదరాబాద్‌లో ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో గార్లకు చెందిన యువకుడు దుర్మరణం చెందిన విషాద సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు,గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని ఇందిరా నగర్ కాలనీకి చెందిన వల్లపుదాస్ రమేష్-వెంకటమ్మల కుమారుడు వల్లపుదాస్ రాబిన్(23) అనే విద్యార్థి బీటెక్ పూర్తి చేసి హైదరాబాదులో ఉంటూ పోటీ పరీక్షలకు కోచింగ్ తీసుకుంటున్నాడు. హైదరాబాదులో తన స్నేహితుడు నానితో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదవశాత్తు కారు-ద్విచక్ర వాహనం ఢీకొనడంతో రాబిన్ అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తి నానికి గాయాలయ్యాయి. ఉన్నత చదువులు చదివి ఉద్యోగం సంపాదించి తమను పోషిస్తాడని అనుకున్న రాబిన్ తల్లిదండ్రులు కుమారుడు ప్రమాదంలో మృతి చెందడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా ఏడుస్తూ విలపిస్తున్న తీరు గ్రామస్థులను కంట తడి పెట్టించింది.

విద్యను కాషాయీకరణం చేసే విధానాలను విడనాడాలి : యూటీఎఫ్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



విద్యను కాషాయీకరణం చేసే విధానాలను విడనాడాలని, మల్టీజోన్ 2లో నిలిచిపోయిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, పాఠశాల అసిస్టెంట్ల పదోన్నతుల ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ డిమాండ్ చేశారు. డివిజన్ కేంద్రంలో యూటీఎఫ్ మండల మహాసభ శుక్రవారం స్థానిక ఉన్నత పాఠశాలలో సమావేశం జరిగింది. ఈ సభకు మండల శాఖ అధ్యక్షుడు గజ్జెల్లి రాజు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మంగు జయప్రకాశ్ మాట్లాడుతూ ప్రభుత్వ యాజమాన్యాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల బదిలీలు, మల్టీజోన్ 1లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, స్కూల్ అసిస్టెంట్ల బదిలీలు పూర్తి అయ్యాయని తెలిపినప్పటికీ, అనివార్య కారణాలతో మల్టీజోన్ 2లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ నిలిచిపోయిన కారణంగా స్కూల్ అసిస్టెంట్ బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ, సెకండరీ గ్రేడ్ టీచర్ల పదోన్నతుల ప్రక్రియ నిరవధికంగా నిలిచిపోయిందని వివరించారు. ఎన్నికల పరిశీలకులుగా విచ్చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన మండల శాఖను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి మంగు జయప్రకాశ్ పర్యవేక్షణలో అధ్యక్షుడుగా గజ్జెల్లి రాజు(మీదికొండ), ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి నీలకంఠం (నమిలిగొండ), కోశాధికారిగా బుస్స శ్రీనివాస్ (మీదికొండ), ఉపాధ్యక్షుడుగా తోట కిరణ్ (ఇప్పగూడ), ఉపాధ్యక్షురాలిగా జ్యోతి (శివునిపల్లి), ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ప్రవీణ్ (రంగరాయ గూడెం)ఎన్నికయ్యారు.

పోలింగ్ కేంద్రాల వసతులపై సమగ్ర నివేదిక ఇవ్వాలి : కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

పార్లమెంటు ఎన్నికలకు ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాలను అన్ని వసతులతో సిద్ధంగా ఉంచేందుకు సమగ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం కలెక్టర్ సమావేశ మందిరంలో పార్లమెంటు ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ కేంద్రాలపై సమగ్ర నివేదిక అందించేందుకు జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పో, మరో అదనపు కలెక్టర్ డేవిడ్ అదనపు ఎస్పీ చెన్నయ్యలతో కలిసి ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పోలింగ్ కేంద్రాలను అధికారులు సందర్శించి కావలసిన వసతులను నివేదికలో పొందుపరచాలని ప్రస్తుతం ఉన్న వసతులను నమోదు చేసి అందజేయాలన్నారు. అత్యధిక ఓటింగ్ శాతం నమోదుకు కావలసిన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఎస్పీ పాటిల్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పోలింగ్ కేంద్రాలను సంయుక్తంగా కలిసి సందర్శించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు అలివేలు, నరసింహారావు, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, కమిషనర్లు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన పంచాయితీల ప్రత్యేక అధికారులు

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి మండలానికి 13 మంది ప్రత్యేక అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య గురువారం ఉత్తర్వులు జారీ చేయడంతో శుక్రవారం ప్రత్యేక అధికారులు బాధ్యతలు స్వీకరించారు. 36 గ్రామపంచాయతీలను 13 క్లస్టర్లుగా గుర్తించి ఒక్కో క్లస్టర్‌కు ఒక్కో ప్రత్యేక అధికారిని నియమించారు. అయ్యంగారిపల్లి, పాలకుర్తి గ్రామ పంచాయతీలకు జిల్లా మహిళా శిశు, సంక్షేమ అధికారిని జయంతి, బిక్యా నాయక్ పెద్ద తండా, మల్లంపల్లి, హటియ తండాలకు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగుల ప్రశాంతి, బొమ్మెర, రాఘవపురం, కిష్టాపురం తండాలకు ఆర్ అండ్ బి డిఈ జీవన్ కుమార్, చీమల బావి తండా, విసునూరు, మైలారం గ్రామాలకు ఐసిడివన్ ఏఈ శశిధర్, చెన్నూరు, మంచుప్పుల, గుడికుంట తండాలకు ఐసిడి వన్ డిఈ జి.గోపాల్, దర్దేపల్లి, టీఎస్ కే తండా, పెద్ద తండా కెలకు తహసిల్దార్ తీరందాస్ వెంకటేశం, దుబ్బ తండా ఎస్పీ, తొర్రూరు, శాతాపురం గ్రామాలకు ఆర్డబ్ల్యూఎస్ డీఈ సంధ్య, ఈరవెన్ను, కోతుల బాద్, నర్సింగాపురం తండాలకు వ్యవసాయ శాఖ ఏడి అజ్మీర పరశురాం నాయక్, గూడూరు, గోపాలపురం, తిరుమలగిరి గ్రామాలకు ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, హరిజన కాలనీ, లక్ష్మీనారాయణపురం,తీగారం గ్రామాలకు పంచాయతీరాజ్ శాఖ ఏఈ శ్రీనివాసులు, పెద్దతండాబి,కొండాపురం గ్రామాలకు నీటిపారుదల శాఖ ఏఈ సమంత్, సిరిసన్న గూడెం, వల్మిడి, ముత్తారం గ్రామాలకు ఎంపీఓ రవికుమార్, వావిలాల, నారబోయిన గూడెం గ్రామాలకు పంచాయతీరాజ్ శాఖ డీఈ పి.రామలింగ చారిలు ప్రత్యేక అధికారులుగా బాధ్యతలను స్వీకరించి విధుల్లో చేరారు. గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులకు పంచాయతీ కార్యదర్శులు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

లింగాలఘనపురం: మండలంలోని నెల్లుట్ల గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా హార్టికల్చర్ జిల్లా అధికారి లత శుక్రవారం బాద్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చిట్ల సరూప రాణి భూపాల్ రెడ్డి అధికారి లతను శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డీసీఓకు సొసైటీ డైరెక్టర్ల వినతి



బయ్యారం : మండలంలోని ప్రాథమిక సహకార సంఘం సొసైటీ డైరెక్టర్లు శుక్రవారం డిసిఓను, కలెక్టర్‌ను కలిసి బయ్యారం ప్రాథమిక సహకార సంఘంలో 60 లక్షల రూపాయలు అవకతవకలు జరిగాయని దానికి పూర్తి బాధ్యత ఛైర్మెన్ మూల మధుకర్ రెడ్డిదేనని సొసైటీ డైరెక్టర్లు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మెన్ గంగుల సత్యనారాయణ, డైరెక్టర్లు కసన బోయిన శ్రీనివాస్, గాడుదుల కేతమల్లు, బండారు మల్లయ్య, తెల్లం బిక్షం, నద్దునూరి యశోద పాల్గొన్నారు.

టిఫిన్ సెంటర్ ప్రారంభించిన దాస్యం



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట నిట్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఎస్ఆర్ తమిళనాడు నాన్‌వెజ్ టిఫిన్ సెంటర్‌ను మాజీ శాసనస భ్యులు దాస్యం వినయభాస్కర్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమిళనాడు నాన్‌వెజ్ టిఫిన్ సెంటర్‌ను నగరంలో ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిస్ట్ విజ య్ యాదవ్, వరంగల్ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్, కందుకూరి శశి, గబ్బేట కరుణ్, దేవి, నిఖిల్‌కుమార్, అశోక్, వివేక్, సన్నీ, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



నవతెలంగాణ-వేలేరు

ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీ ప్రక్రియలో భాగంగా బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను విద్యార్థులు, ఉపాధ్యాయులు, శుక్రవారం మండలకేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్‌లో హెచ్ఎం జి.రాజన్న అధ్యక్షతన ఘనంగా సన్మానించారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు గ్రేడ్-2 హెచ్ ఎం నాగకుమారి, గ్రేడ్-2 హెచ్ ఎం గా ప్రమోషన్ పొందిన వన్నాల శ్రీనివాస్, గడ్డి శ్రీనివాస్, స్కూల్ అసిస్టెంట్లు శ్రీను విద్యానంద్, బానోత్ రాజన్న, సుదర్శన్, శ్యామ్ సుందర్, సారయ్య, స్వరూప ల సేవలను తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరయ్య, దయాకర్, జ్ఞానేశ్వర్, బొల్లం కుమారస్వామి, ప్రేమ్ చంద్, ఉమాదేవి, తబిత, రాదిక, సౌందర్య, సిఆర్పి మొగిలిచెర్ల శ్రీనివాస్, అటెండర్ అంకుశావలి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జీడీసీలో పట్టభద్రుల ఓటు నమోదు

నవతెలంగాణ-పరకాల

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం పట్టభద్రుల నియోజకవర్గ ఓటు నమోదు కార్యక్రమం పై అవగాహన కార్యక్రమాన్ని కళాశాల ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఓదెల ఆధ్వర్యంలో ఏర్పాటుచేయగా ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ త్వరలో జరగనున్న నల్గొండ ,ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎన్నికల నిర్వహణకు డిగ్రీ అర్హత కలిగిన వారు మాత్రమే ఓటు నమోదు చేసుకోవాలని అన్నారు.

ఓబీసీ సాధన సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-దామెర

నేడు హైదరాబాదులో నిర్వహించనున్న ఓబీసీ సాధన సభ ను విజయవంతం చేయాలని ఆర సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు, పుష్పగిరి శ్రీకాంత్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఆరె కులానికి ఓబీసీ సర్టిఫికెట్ లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాదులోని నాచారం రాఘవేంద్ర నగర్ లోని ఏఎస్ఆర్ గార్డెన్ లో నిర్వహించే సభకు జిల్లా నుండి పెద్ద సంఖ్యలో ఆరె కులస్తులు తరలిపోవెళ్లాలని ఆయన కోరారు.

కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

మేడారం భక్తులకు పర్యావరణ రుసుమును నిలిపి వేస్తున్నట్లు ప్రకటించిన సందర్భంగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వెంకట్రామ జంక్షన్ సమీపంలోని కనకదుర్గ ఆలయం వద్ద టపాసులు కాల్చి, స్వీట్స్ పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేష్ కుమార్, జంగం ప్రభాకర్, రామకష్ణ, జస్విర్ సింగ్, అన్వేష్, మణిదీప్, శారద, నళిని, ఉమా భవాని, వసుంధర పాల్గొన్నారు.

జీపీల బాధ్యతల్లో ప్రత్యేక అధికారులు

నవతెలంగాణ-దామెర

గ్రామపంచాయతీల పాలకవర్గాల పదవీకాలం గురువారంతో ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను గ్రామాలకు నియమించారు. ఈ నేపథ్యంలో అధికారులకు కేటాయించిన గ్రామాలలో పదవి బాధ్యతలను చేపడుతున్నారు.మండలంలోని పులకుర్తికి తహాశీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి శుక్రవారం పదవి బాధ్యతలను చేపట్టారు. దామెరలో పంచాయతీ అధికారి కేవీ రంగాచారి బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమ స్యలను పరిష్కరిస్తూ వారికి కావలసిన అభివద్ధి కార్యక్రమాలను చేప డతామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఇంజపెల్లి నరేష్, కారోబార్ బొబ్బిలి, దురిశెట్టి బిక్షపతి, గోవిందుఅశోక్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని సాదు చిరంజీవి ఇటీవల అకాల మరణం చెందగా శుక్రవారం విషయం తెలుసుకున్న మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కోతి విష్ణు ఆధ్వర్యంలో వారి స్వగహానికి వెళ్లి వారితో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి సానుభూతి తెలిపి బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది మోటూరు రవి, జిల్లా కార్యదర్శి కునమల కమలాకర్, పోతరాజు నర్సయ్య, పత్రి కుమారస్వామి, పడిందం రాజేందర్, కడగండ్ల యాకయ్య, ఆశోధ నర్సింగం, భక్కి కుమారస్వామి, కారు కరుణాకర్, సాధు రాజు, సాధు శ్రీను, సాధు కుమారస్వామి, సాధు శివ, సాధు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కుష్టువ్యాధి నిర్మూలన అవగాహన సదస్సు

నవతెలంగాణ-ఐనవోలు

జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాల ఉడుత గూడెంలోని విద్యార్థులకు ఆశా వర్కర్ ఆరోగ్య అవగాహన కల్పించారు. చర్మంపై ఏ రకమైన మచ్చలు ఉన్న దగ్గర్లోని ఆరోగ్య కార్యకర్త, ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్ ను గానీ సంప్రదించాలని కుష్టువ్యాధి చికిత్స అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా లభించునని కుష్టి వ్యాధి పట్ల ఉన్న భయాన్ని విడనాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చుంచుకాల లింగారావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జాతర పనులను పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని అగ్రంపహడ్ మినీ మేడారం సమ్మక్క సారక్క జాతర పనులను శుక్రవారం పరకాల ఎసిపి కిశోర్ కుమార్, ఆర్డీఓ శ్రీనివాస్, ఎమ్మార్వో జగన్మోహన్ రెడ్డి, సీఐ రవిరాజు జాతరలో జరుగు అభివద్ధి పనుల ను పరిశీలించారు.

బాధ్యతలు చేపట్టిన ప్రత్యేకాధికారులు

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని 20 గ్రామ పంచాయతీల సర్పంచ్ ల ఐదు సంవత్సరాల పదవీకాలం గురువారం నాటికి ముగియడంతో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాలలో ప్రత్యేక అధికారులు బాధ్యతలు చేపట్టారు. గెజిట్ హోదా ఉన్న అధికారులకు మాత్రమే ప్రత్యేక అధికారులుగా ఆదేశాలిస్తూ, ఒక్క అధికారికి రెండు నుండి మూడు గ్రామపంచాయతీలు కేటాయించారు. మండలంలో 20 గ్రామ పంచాయతీలకు గాను 18 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులు బాధ్యతలు స్వీకరించారు. మిగిలిన రెండు గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారిగా నియమించబడిన ఐబి ఏఈ సురేష్ బాబు సెలవులో ఉండడంతో బాధ్యతలు శనివారం స్వీకరిస్తారని మండల పంచాయతీ అధికారి పసరగొండ రవి తెలిపారు.

బాధితుడికి బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

పర్వతగిరి : మండలంలోని ఇస్లావత్ తండా గ్రామపంచాయతీ శివారు బిచా రి తండాలో ఇటీవల మూడు భీమ్యా నాయక్ కొద్ది కాలంగా పక్షవాతం బారిన పడి బాధపడుతున్న క్రమం లో శుక్రవారం స్థానిక మాజీ సర్పంచ్ ఇస్లావత్ రమేష్ నాయక్, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, నాయకులు మూడు బాలు తదితరులు పరామర్శించి ఆయనకు ధైర్యం నింపారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

నవతెలంగాణ-హసన్‌పర్తి

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని డీఆర్ఓ వైవి. గణేష్ అన్నారు. మండలంలోని చింతగట్టు, భీమారం, హసన్‌పర్తి, ఎల్లాపూర్ గ్రామాలలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయాలతో పాటు మహాత్మాజ్యోతిభా పూలే బాలికల గురుకుల విద్యాలయాలలో పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక ఆధ్వర్యంలో నీడనిచ్చే పండ్ల మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి, డీఈఓ అబ్దుల్‌హై, జీఈసీఓ సముద్రాల సునిత, కేజీబీవి హసన్‌పర్తి స్పెషల్ ఆఫీసర్ స్వప్న, ఎంజేపీ స్పెషల్ ఆఫీసర్ సరిత, యూఎఫ్ఈపీ బాధ్యులు కాజీపేట పురుషోత్తం, శ్రవణ్‌కుమార్, ఆకుతోట శంకరాచార్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్య సాధన దిశగా కృషి చేయాలి





నవతెలంగాణ-కాజీపేట

విద్యార్థులు లక్ష్య సాధన దిశగా కషి చేసి జీవితంలో రాణించాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కజాంపురం దామోదర్ అన్నారు. శుక్రవారం మడికొండ నందుగల తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు మోటివేషనల్ తరగతులను జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో, పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి ఖుర్షీద్ అధ్యక్షతన ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ సభ్యులు దామోదర్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు మొదటి గురువుతల్లి, రెండవ గురువు తండ్రి అని తర్వాత విద్యా సంస్థలో పనిచేసే ఉపాధ్యాయులేనన్నారు. ఐదేండ్ల లోపు పిల్లల మానసిక వికాసం 85 శాతం కుటుంబ వ్యవస్థ పైనే ఆధారపడి ఉన్నదని, కాలానుగుణ మార్పులు, ప్రతికూల వాతావరణం కారణంగా అది సాధ్యపడడం లేదన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల పాత్ర ప్రతి విద్యార్థికి భవిష్యత్ దిశా నిర్దేశం చేసే విధంగా ఉంటుందని, అందుకు విద్యార్థి ఇష్టంతో కష్టపడి చదివితేనే సాధ్యపడుతుందని, భవిష్యత్లో ఎదగాలంటే విద్యార్థి దశ ప్రధానమన్నారు, ఉన్నతమైన భావాలతో ఆశయాలతో ఎదగి ప్రయోజకులు కావాలని, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని సమాజ హితం కోరే వారుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, కో ఆర్డినేటర్ ఎస్ భాస్కర్, ఔట్ రీచ్ వర్కర్ పి విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ వీరాచారి, ఉపాధ్యాయులు యాదగిరి, భాస్కర్ రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

నెక్కొండ : పదో తరగతి పరీక్షలపై విద్యార్థులకు నెలకొన్న సందేహాలను నివత్తి చేసేందుకు, పరీక్షలను సునాయాసంగా అధిగమించేందుకు నెక్కొండ మండలంలోని విద్యార్థులకు మూడు రోజులపాటు అవగాహన సదస్సులు నిర్వహించారు. మండలంలోని జెడ్పి ఉన్నత పాఠశాలల, ఆదర్శ పాఠశాల, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు మార్చిలో నిర్వహిం చబోయే వార్షిక పరీక్షల్లో ఎదురయ్యే సబ్జెక్టు సంబంధించిన సమస్యలను అధిగమించుటకు అన్ని సబ్జెక్టుల నిపుణులతో సందేహాలనునివృత్తి చేస్తూ సన్నద్ధత కార్యక్రమము చేపట్టినట్లు మండల విద్యాశాఖ అధికారి వి.రత్నమాల, మండల నోడల్ ఆఫీసర్ బి.రవి కుమార్, నెక్కొండ హెచ్ఎం రంగారావు చెప్పారు.

ఈ కార్యక్రమంలో సిఆర్పిలు రమేష్, శ్రీనివాసచారి, లావణ్య, సుమలతలు పాల్గొన్నారు.

కిట్స్‌లో ఘనంగా ప్రారంభమైన సంశోధిని-23



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల సిల్వర్ జూబ్లీ సెమినార్ హాలులో వినూత్నమైన నైపుణ్యం కలిగిన గొప్ప జాతీయ స్థాయి స్టూడెంట్ టెక్నికల్ సింపోజియం సంశోధిని-23 శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి అధ్యక్షతన ఘనంగా ప్రారంభమైంది. ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐయస్‌టిఈ) కిట్స్ స్టూడెంట్ విద్యార్థి చాప్టర్, కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, టెక్నికల్ క్లబ్, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (సాక్)తో పాటుగా 9 విభాగాలు సంయుక్తంగా నిర్వహించిన జాతీయ స్థాయి విద్యార్థి సాంకేతిక సింపోజియం "సుమశోధిని-23" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రీసెర్చ్ సెంటర్ ఇమారత్ హైదరాబాద్ డీఆర్‌డీఓ సైంటిస్టు విజయదుర్గ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. న్యూరల్ నెట్‌వర్క్‌ల కోసం ఆర్కిటెక్చర్‌లు, వీఎల్ఎస్ఐ-డీఎస్‌పీ ఫంక్షన్‌లతో కూడిన కొరోలజీ వంటి ప్రాథమిక బ్లాక్‌లు, రోబోటిక్స్ అప్లికేషన్‌లు, హార్డ్‌వేర్‌కు అవసరమైన వినూత్న నైపుణ్యాలను హైలైట్ చేశారు. రక్షణ సంబంధిత డిజైన్లలో శక్తిని ఆదా చేయడం చాలా ముఖ్యమన్నారు. ఏఎన్ఎన్ అప్లికేషన్‌ల కోసం కాంప్లెక్స్ చిప్స్ ఆర్కిటెక్చర్‌లు బలాన్ని పెంపొందించడం, రక్షణ, అంతరిక్షం, టెలికమ్యూనికేషన్ ప్రాజెక్టులు బీ ఎకో సిస్టమ్ బిల్డ్-అప్ స్వంత ఐపీలను రూపొందించాలన్నారు. ఇప్పటికే అభివద్ధి చేసిన లైబ్రరీలను ఉపయోగించడం సరిపోదన్నారు. ఐపీలు-ఆవిష్కరణ, విశ్వసనీయత, అప్-డేటింగ్ కోసం అభివద్ధి చేయాలన్నారు. యువ వర్ధమాన ఇంజనీర్ల కోసం వినూత్న ఆలోచనలు, స్టార్ట్-అప్‌లకు నిరంతరం మద్దతు ఇస్తున్నందుకు కిట్స్ వరంగల్ యాజమాన్యాన్ని ఆమె ప్రశంసించారు. ఇది వారిని టెక్నాలజీలో మంచి నాయకులుగా, విజయవంతమైన వ్యవస్థాపకులుగా, శాస్త్రవేత్తలుగా మార్చిందన్నారు. విద్యార్థి లోకం తమ తప్పులను గురించి శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులు కోడింగ్, హై లెవెల్ సింథసిస్ స్కిల్స్, గూగుల్ ద్వారా క్లౌడ్ సర్వీస్‌కు సంబంధించి నైపుణ్యాన్ని సాధించాలన్నారు. స్టార్ట్-అప్ నైపుణ్యాలను పెంపొందించడానికి అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ సాధనాలను ఉపయోగించడం అలవాటు చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో కిట్స్ పూర్వ విద్యార్థి, రీసెర్చ్ సెంటర్ ఇమారత్, హైదరాబాద్ డీఆర్‌డీఓ సైంటిస్ట్-ఎఫ్ యస్.గోపీకష్ణ, కిట్స్ వరంగల్ గవర్నింగ్ బాడీ సభ్యుడు, రిటైర్డ్ జిల్లా జడ్జి కె.దేవీప్రసాద్, కిట్స్ డబ్ల్యు పాలక మండలి సభ్యుడు వెంకట్రామ్ రెడ్డి, కిట్స్ డబ్ల్యు అడ్మినిస్ట్రేటివ్ కమిటీ సభ్యుడు డాక్టర్ వి.పవన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.కోమల్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి.రమేష్ రెడ్డి, ఫెస్ట్ కన్వీనర్, డీన్ స్టూడెంట్ ఎఫైర్స్ ప్రొఫెసర్ వి.శంకర్, అసోసియేట్ డీన్, ప్రోగ్రామ్ కో-కన్వీనర్, అసోసియేట్ ప్రొఫెసర్ ఎం.నరసింహారావు, హెడ్, ఫిజికల్ సైన్సెస్, అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ, డాక్టర్ డి.ప్రభాకరాచారి, ఐయస్‌టిఈ కిట్స్ చాప్టర్ చైర్మన్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, డాక్టర్ హెచ్.రమేష్ బాబు, కో-కోఆర్డినేటర్స్, ఐటిడి, హెడ్ డాక్టర్ టి.సెంథిల్ మురుగన్, డాక్టర్ బి.విజయ్ కుమార్, డీన్‌లు, వివిధ విభాగాల హెచ్ఓడీలు, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు, ఐయస్‌టిఈ కిట్స్ విద్యార్థి చాప్టర్ ప్రెసిడెంట్ కె.మణిజయంత్, టెక్నికల్ క్లబ్ విద్యార్థి ప్రధాన కార్యదర్శి బి.బద్రి నారాయణ, 3500 పై చిలుకు విద్యార్థులు, పీఆర్‌ఓలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పరిరక్షణ రాష్ట్ర సదస్సుకు తరలిన హక్కుదారులు

నవతెలంగాణ-హసన్‌పర్తి

హైదరాబాదు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్ట పరిరక్షణ రాష్ట్ర సదస్సుకు జిల్లా నుండి అధిక సంఖ్యలో ఉపాధి హామీ కూలీలైన హక్కుదారులు హాజరయ్యారని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని అడుగడుగున ఉల్లంఘిస్తుందని,కూలీల హక్కులను కాల రాసేందుకు కొత్త కొత్త జీవోలను ప్రవేశ పెడుతూ కూలీలను ఉపాధి హామీ పనికి దూరం చేస్తుందన్నారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం, ఆధార్ బెసుడ్ యాప్, బ్యాంక్ లింకేజీలతో కూలీలైన హక్కుదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడు కూలీల హక్కులపై మాట్లాడకుండ నిర్లక్ష్యం, వివక్షత కనబరచారన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూలీల హక్కులను కాపాడేందుకు తోడ్పాటు నందించాలన్నరు. ఉపాధి హామీ పరిరక్షణ కోరకు రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష జరపాలన్నారు. వరంగల్ మహా నగరంలో కార్పొరేషన్‌లో విలీనమైన 42 గ్రామాలలోని కుటుంబాలకు పట్టణ ఉపాధి హామీని ప్రవేశపెట్టి పనులను కల్పించాలన్నారు. పట్టణ ప్రాంత ఉపాధి కోరకు దేశ వ్యాప్తంగా ఉద్యమానికి కలిసి వచ్చే సామాజిక శక్తులను కూడగట్టుకొని ఉద్యమిస్తామన్నారు. బీజేపీ హటావో... నరేగా బచావో నినాధంతో ముందుకు పోదామన్నారు. చట్ట ప్రకారం పనిచేసిన పదిహేను రోజులలోపు కూలీ వేతనాలు అందించాలన్నారు. పనులవద్ద కనీస సౌకర్యాలు నీరు, నీడ, ప్రథమ చికిత్స బాక్సులు, పనిముట్లు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలువేరు బిక్షపతి, వినోద, సుగుణ, అశ్వినీ, మమత, రజిత, మరియ, సుశీల, అనిత, అనిత, కవిత, కుమారస్వామి, నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పెంబర్తి ప్రత్యేక అధికారిగా శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని పెంబర్తి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా నీటి పారుదల శాఖ ఏఈ నాగవల్లి శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ఏఈ శ్రీనివాస్‌ను పంచాయతీ కార్యదర్శులు పరకాల హేమలత, గరిగె ప్రశాంతి, కారోబార్ చాతళ్ల సదానందం, సపాయి రాజయ్యలు శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏఈ శ్రీనివాస్ మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంగా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గ్రామ ప్రజలకు ముఖ్యంగా తాగునీటి సౌకర్యం, పారిశుధ్య పనులు, వీధిలైట్ల నిర్వహణతో పాటు గ్రామాభివద్ధి పనులు చేయాలన్నారు. ఇందుకు పంచాయతీ సిబ్బందికి గ్రామ ప్రజలు తమ పూర్తి సహాయసకారాలు అందించాన్నారు.

కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత నాదే



నవతెలంగాణ-కాశిబుగ్గ

బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకునే బాధ్యత తనదేనని వరంగల్ తూర్పు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. 37వ డివిజన్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ అధ్యక్షతన శుక్రవారం ఖిలా వరంగల్ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఓటమిపై కార్యకర్తలు అధైర్య పడకుండా ముందుకు సాగాలన్నారు. కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా 6 గ్యారంటీలను వంద రోజులలో అమలు చేయకపోతే వదిలే ప్రసక్తే లేదన్నారు. గెలుపు ఓటమితో సంబంధం లేకుండా తాను నిత్యం ప్ర జలకు అండగా ఉంటూ కార్యకర్తలను కాపాడుకుంటానన్నారు. అనంతరం ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి రూ.2లక్షల ప్రమాద బీమా ప్రొసీడింగ్ పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బిల్లా శ్రీకాంత్, డివిజన్ ఇంచార్జ్ జిల్లా రవి, డివిజన్ అధ్యక్షుడు విజయ్ పాల్గొన్నారు.

గ్రామస్తుల సంపూర్ణ సహకారంతోనే అభివృద్ధి









నవతెలంగాణ-శాయంపేట

గ్రామపంచాయతీ పరిధిలో ఐదేళ్ల తన పదవీకాలంలో రూ 6 కోట్ల రూపాయలతో గ్రామస్తుల సహకారంతోనే అభివద్ధి పనులు చేసామని సర్పంచ్ కందగట్ల రవి అన్నారు. శాయంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 3 కోట్ల 30 లక్షలతో సిసి రోడ్లు, మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో కోటి యాభై లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం, గ్రామంలో డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక, రైతు వేదిక, సైడ్ కాల్వల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. మచ్చర్లయ్య గుట్టకు మత్స్యగిరి స్వామి ఉత్సవాలుకు ఏనుగు వాహనం వెళ్లడానికి రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. నాటి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతిల దష్టికి తీసుకెళ్లి శాయంపేట నుండి ఆత్మకూరు వెళ్లే 97 లక్షలతో సీసీ రోడ్డు, 80 లక్షలతో శాయంపేటలో సెంట్రల్ లైటింగ్ రోడ్డు డివైడర్ పనులు చేయించినట్లు తెలిపారు. అభివృద్ధి పనులకు బిల్లులు రాకపోవడంతో కొన్ని పనులు అర్థాంతరంగా నిలిచిపోయినట్లు తెలిపారు. గ్రామస్తులందరి, జిపిపాలకవర్గ సభ్యుల సహకారంతో గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించినట్లు తెలిపారు.

చెన్నారావుపేట : గ్రామస్తుల సహకారంతో గ్రామాన్ని అభివద్ధి చేశామని తాజా మాజీ సర్పంచ్ తోటి పావని రమేష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అక్కల్ చెడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులిచేరు రాజేందర్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్తుల, వార్డు మెంబర్ల సహకారాలతో గ్రామానికి సేవ చేయడమే లక్ష్యంగా పనిచేశామన్నారు. గ్రామ అభివృద్ధిలో సహకరించిన ప్రజలకు, అధికారులకు, నాయకులకు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. అనంతరం తాజా మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, ఉప సర్పంచ్ బానోత్ వీరన్న నాయక్, వార్డ్ సభ్యులు ఆకుల అశోక్, ఇస్లావత్ స్వామి, ఈర్ల అనూష, భూక్య రవి, బొంత రజిత, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, ఎస్ఎంసి చైర్ పర్సన్ ఒంటరి అనిత, జీపీ సిబ్బంది కరెడ్ల రాజు, నాయిని శేఖర్,బోనగిరి కొమ్మాలును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో నాయకులు భూక్య సురేష్, బొంత సురేష్, బాధ వత్ వీరునాయక్, ముత్యం భద్రయ్య, పెద్దమ్మల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

నిరంతరం ప్రజా సేవలోనే ఉంటా

రాయపర్తి : సర్పంచ్‌గా పదవీకాలం పూర్తయిన నిరంతరం ప్రజాసేవలో ఉంటానని రాయపర్తి సర్పంచ్ గారె నర్సయ్య అన్నారు. గ్రామ పంచాయతీ పాలక మండలి పదవీకాలం ముగియడంతో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాకేష్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ భవనంలో వీడుకోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహశీల్దార్ శ్రీనివాస్ హాజరయ్యారు. అనంతరం సర్పంచ్‌మాట్లాడుతూ రాయపర్తి గ్రామాన్ని మండలంలో, జిల్లాలో, రాష్ట్రస్థాయిలో గుర్తింపు తేవడానికి తమకు సహకరించిన ప్రజలకు, పాలక మండలికి కతజ్ఞతలు తెలిపారు. ఐదేళ్ల కాలంలో గ్రామ అభివృద్దే ధ్యేయంగా పాలన కొనసాగించిన్నట్లు చెప్పారు. గ్రామ ప్రజలు అత్యంత విశ్వాసంతో నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి క్షణం గ్రామం కోసం పనిచేయడం జరిగిందని తెలిపారు. అనంతరం కార్యదర్శి సమక్షంలో వార్డు సభ్యులను, కో అప్షన్ సభ్యులకు శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు బిల్లా రాధిక సుభాష్ రెడ్డి, ఐత రాంచందర్, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచులకు ఘనంగా సన్మానం

నెక్కొండ రూరల్ : మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య ఆధ్వర్యంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ లకు పదవి కాలం ముగిసిన సందర్భంగా వారి అందరికి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి సర్పంచ్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, జడ్పీటీసీ సరోజహరికిషన్ నాయక్, మాజీ రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ సూరం రాజి రెడ్డి,మాజీ మండల అధ్యక్షుడు గాదె భద్రయ్య, మండల నాయకులు బొల్లెబోయిన విరస్వామి,రెడ్లవాడ సొసైటీ వైస్ చైర్మన్ సంపత్,సొసైటీ డైరెక్టర్ సూరిపల్లి చార్ల మోహన్ రెడ్డి,మండల నాయకులు బక్కి కుమారస్వామి, మండల సోషల్ మీడియా కన్వీనర్ మాతంగి రాజు,తదితరులు పాల్గొన్నారు.